ప్రజాశక్తి

ఆదివారం 19 అక్టోబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

జెడ్‌పి చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం?

త్వరలో తీర్మానానికి వైసిపి నేతల కసరత్తు - 29న సర్వసభ్య సమావేశం తరువాత నిర్ణయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినాపై అవిశ్వాసం పెట్టేందుకు వైసిపి జెడ్‌పిటిసిలు కసరత్తు చేస్తున్నారు. జిల్లా పరిషత్‌లో ఇప్పటికి వైసిపికి పూర్తిస్థాయి మెజార్టీ ఉంది. గతేడాది జనవరిలో చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఎన్నికల ముందు ఆమెతో పాటు ఒకరిద్దరు టిడిపిలో చేరగా సార్వత్రిక ఎన్నికల తరువాత దఫాల వారీగా 12 మంది జెడ్‌పిటిసిలు వైసిపికి గుడ్‌బై చెప్పారు. మొత్తం 54 స్థానాలకు 2020లో ఎన్నికలు జరగ్గా 53 స్థానాలు వైసిపి గెల్చుకుంది. టిడిపికి శావల్యాపురం జెడ్‌పిటిసి ఒక్కటే దక్కింది. మొత్తం 54 జెడ్‌పిటిసిల్లో 12 మంది టిడిపి వైపు ఉండగా వైసిపికి ఇంకా 42 మంది ఉన్నారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.

చట్టపరంగా నాలుగేళ్ల తరువాతనే అవిశ్వాసం పెట్టడానికి అవకాశం ఉండటం వల్ల గత 20 నెలలుగా వైసిపి నాయకులు వేచి ఉన్నారు. టిడిపికి మెజార్టీలేని మండలాల్లో కూడా ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులను పదవీచ్యుతులను చేసిందని తమ పార్టీకి మెజార్టీ ఉండటం వల్ల అవిశ్వాసం పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఎందుకు వదులుకోవాలని

జెడ్‌పి చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా

ఆ పార్టీ నాయకులను పలువురు జెడ్‌పిటిసిలు నిలదీస్తున్నారు. దీంతో వైసిపి సీనియర్ నేతలు కొంత మంది అంతర్మథనంలో పడ్డారు. వచ్చే ఏడాది సెప్టెంబరు 25న జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీకాలం ముగుస్తుంది. దాదాపు 10 నెలల కాలం కోసం అవిశ్వాసం పెట్టాలని కొంత మంది, వద్దని మరికొంత మంది వాదిస్తున్న నేపథ్యంలో మెజార్టీ జెడ్‌పిటిసిలు అవిశ్వాసం పెట్టడానికి నాయకులపై వత్తిడి తెస్తున్నారు.

2020లో జరిగిన ఎన్నికల్లో కేవలం ఒక్క స్థానం గెలుచుకున్న టిడిపి అనూహ్యంగా హెనీ క్రిస్టినా వైసిపి నుంచి టిడిపిలోకి వెళ్లడం వల్ల జిల్లా పరిషత్ ఆ పార్టీ వశమైంది. అంతేగాక చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా వైఖరిపై అప్పటికే పలు మార్లు వైసిపి జెడ్‌పిటిసిలు పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దాదాపు ఆరు నెలలు పాటు సమావేశాలు జరగకుండా అడ్డుకున్నారు. 2025-26 బడ్జెట్‌ను కూడా ఆమోదించకపోవడం వల్ల గత జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నేరుగా ప్రతిపాదనలు పంపి ఆమోదింప చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆగస్టు 4న జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు మొత్తం తానై నడిపించారు. మంత్రులు, మెజార్టీ ఎమ్మెల్యేలు రాకపోవడంతో ఆయనే సమావేశాన్ని నడిపించారు. అంతేగాక వైసిపి పల్నాడు జిల్లాలోని జెడ్‌పిటిసిలతో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం వల్ల ఈ సమావేశం సజావుగా నిర్వహించేందుకు వైసిపి వారు కూడా పరోక్షంగా సహకించారు. ఈ నేపథ్యంలో ఈనెల 29న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించి ఆ తరువాత అవిశ్వాసం ప్రకటించాలని వైసిపి జెడ్‌పిటిసిలు ఆలోచిస్తున్నట్టు తెలిసింది. ఈ అంశంపై ఇప్పటికే పార్టీ జిల్లా సమన్వయకర్త, రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డితో పలువురు జెడ్‌పిటిసిలు చర్చించినట్టు సమాచారం.

గూడు కోసం దరఖాస్తుల గుట్ట

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోగల నిరుపేదలకు ఇళ్ల స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మహాధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల కోసం వచ్చిన అర్జీలను కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సూపరింటెండెంట్‌కు సిపిఎం నాయకులు శనివారం అందించారు. అర్జీలన్నింటినీ వార్డులు, గ్రామాల వారీగా విభజన చేసి సర్వే చేయాలని, అర్హులందరికీ ఇళ్ల స్థలాలిచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ, రూరల్ మండల కార్యదర్శులు వివి జవహర్లాల్, యు.దుర్గారావు, జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, పట్టణ నాయకులు ఎం.బాలాజీ పాల్గొన్నారు.

ప్రభుత్వం వద్ద రూ.కోట్ల భవన నిర్మాణ కార్మికుల కష్టం

- మెమో 1214ను రద్దు చేసి, పథకాలను పునరుద్ధరించాలి
- సిఎంకు పంపేందుకు కోటి సంతకాల సేకరణ ప్రారంభం

పేజీ-2

టారిఫ్ పెంపును కేంద్రం వ్యతిరేకించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం స్పందించాలని, టారిఫ్ పెంపుదల వల్ల ప్రభావితమయ్యే రంగాలను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు కోరారు. బ్రాడీపేటలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ మన దేశం అమెరికాకు చేసే ఎగుమతులపై 50 శాతం సుంకాలను ట్రంప్ పెంచాడని, ఆయిల్ మావద్దే కొనాలని, రష్యా వద్ద కొంటే టారిఫ్‌లు ఇంకా పెంచుతామని బెదిరిస్తుడన్నారు. టారిఫ్‌ల పెంపు ప్రభావం మన దేశంలో ముఖ్యంగా రాష్ట్రంలో ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ పరిశ్రలపై తీవ్రంగా పడుతుందన్నారు. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు మన రాష్ట్రం నుండి ఎగుమతి అవుతాయన్నారు. వీటి ధరలు పడిపోవడంతో సుముద్రతీర ప్రాంతంలోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారన్నారు. గుంటూరు జిల్లాలో స్పిన్నింగ్ మిల్లులపై ప్రభావం పడుతుందని, వీటిల్లో ఎక్కువగా మహిళా శ్రామికులు పనిచేస్తున్నారని చెప్పారు. వీటితోపాటు వీసా

సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

నిబంధనలు కఠితరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వల్ల ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయన్నారు. మరోవైపు టారిఫ్‌లు తగ్గించాలంటే అమెరికా నుండి మొక్కజొన్న, బీన్స్, పాల ఉత్పత్తులు దిగుమతి చేసుకోవాలని షరతు విధిస్తుందన్నారు. దీనివల్ల మన రైతాంగం పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రధాని మోడీ దేశ సార్వభౌమతాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన ఫలితంగానే నేడు ట్రంప్ భారత్‌పై పెత్తనం చెలాయిస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా మోడీ స్పందించి, టారిఫ్‌లకు ధీటైన సమాధానం ఇవ్వాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇళ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసిందని, ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. టిడ్కో

2లో

ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించుకోవాలి

ఎల్ఐసి ఉద్యోగుల మహాసభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ రంగం ద్వారానే సామాజిక, ఆర్థిక న్యాయం సాధ్యమవుతుందని, ఎల్ఐసితోపాటు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఉద్యోగులు పోరాడాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ 57వ మహాసభ స్థానిక ఎన్‌జిజిఒ కళ్యాణ మండపంలో శనివారం ఉత్సాహ పూరితంగా జరిగింది. తొలుత యూనియన్ జెండాను డివిజన్ అధ్యక్షులు జె.సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం సుధాకర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 150 ఏళ్లుగా పోరాడి, రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని, అందులో భాగంగా కార్మిక చట్టాలు రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తెచ్చారని, పనిగంటలు పెంచుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక వర్గానికి వ్యక్తిగత జీవితం ఉండదని, కట్టు బానిసలుగా మారాల్సిన పరిస్థితి వస్తోందని అన్నారు. ట్రంప్ విధానాలు దేశం, రాష్ట్రంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్నాయని, ఆక్వా, టెక్స్‌టైల్ పరిశ్రమలు నష్టాలు చూస్తున్నాయని చెప్పారు. యూనియన్ సౌత్ జోన్ అధ్యక్షులు పి.సతీష్ మాట్లాడుతూ యూనియన్ సుదీర్ఘకాలంపాటు, రాజీలేని పోరాట ఫలితంగా ఎల్ఐసి ప్రీమియంపై జిఎస్‌టిని పూర్తిగా

జెండాను ఆవిష్కరిస్తున్న సుధాకర్.. మహాసభలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు (ఇన్‌సెట్)

తొలగించుకోగలిగామన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో ఎల్ఐసి పరిరక్షణకు పోరాడాలన్నారు. 8 ఏళ్ల నుండి అధికంగా జిఎస్‌టి వసూలు చేసి, ఇప్పుడు తగ్గించినట్లు గొప్పలు చెప్పుకుంటూ సంబరాలు చేసుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. మరోవైపు ప్రజల దృష్టిని మళ్లించేందుకు సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఉద్వేగాలను రెచ్చగొడుతున్నారని, సిజెఐపై దాడి చేసే స్థాయికి చేరిందని అన్నారు. దేశంలో నిరుద్యోగం, అసమానతలు పెరుగుతున్నాయని చెప్పారు. జోనల్ జాయింట్ సెక్రెటరీ జి.తిరుపతయ్య మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గించినట్లు మనకు బిక్ష వేస్తున్నట్లు చూపిస్తున్న కేంద్రం..ఇంతకాలం ఎక్కువ పన్నులు వసూలు చేసినందుకు క్షమించండి అని పేరు పెట్టి ఉంటే బాగుండేదన్నారు. ఒకవైపు విదేశీ వస్తువుల బహిష్కరణ నినాదం ఇస్తూ ఎల్ఐసిలో వందశాతం ఎఫ్‌డిఐ ఆహ్వానించే యత్నం చేస్తోందన్నారు. ఎల్ఐసిలో నియామకాల కోసం రాబోయేకాలంలో పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. సభలో డివిజన్ పే అండ్ ఆర్ మేనేజర్ కృష్ణ, క్లాస్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కోటేశ్‌బాబు, డెవలప్మెంట్ అధికారుల కార్యదర్శి సురేష్‌బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్, మహిళా కన్వీనర్ సి.హెచ్.మధుబాల, ఏజెంట్స్ అసోసియేషన్ గాంధీరామ్మోహన్, ఓబిసి అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, తదితరులు ప్రసంగించారు. తొలుత మహిళా కార్యకర్తలు ఉద్యమ గీతాలు ఆలపించారు.

ప్రభుత్వం వద్ద రూ.కోట్ల భవన నిర్మాణ కార్మికుల కష్టం

మెమో 1214ను రద్దు చేసి, పథకాలను పునరుద్ధరించాలి

సిఎంకు పంపేందుకు కోటి సంతకాల సేకరణ ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలు నిలిపివేస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన మెమో 1214ను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు అవ్వారు ప్రసాద్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భవన నిర్మాణ కార్మికులతో కోటి సంతకాల కోటి సంతకాలను సిఎంకు పంపేందుకు సంతకాల సేకరణను సత్తెనపల్లిలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డుకు తాము సభ్యత్వం రూపంలో చెల్లించిన డబ్బులు రూ.కోట్లున్నాయని, భవన నిర్మాణ కార్మికులు నిర్మించిన అపార్ట్మెంట్లు, ప్రభుత్వ బిల్డింగులు, వంతెనలు, ఫ్లైఓవర్లు,భారీ కట్టడాలకు బిల్డర్లు చెల్లించిన ఒక శాతం బిల్డింగ్ సెస్సు రూ.2900 కోట్లు వసూలై ఉన్నాయని, ఇంకా వసూలు కావాల్సింది రూ.వందలాది కోట్లు ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం ఆ డబ్బులను దారిమళ్లించి భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. 1214 మెమో రద్దుతోపాటు సంక్షేమ పథకాల పనరుద్ధరణకు కూటమి ఎన్నికలప్పుడు హామీనిచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కోట ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి జి.సాల్మన్‌రాజు, కార్మికులు జి.ఏడుకొండలు, పి.చిన్నా, స్వామి, పి.నరసింహారావు పాల్గొన్నారు.

టారిఫ్ పెంపును కేంద్రం వ్యతిరేకించాలి

(మొదటి పేజీ తరువాయి)

గృహాలకు డిపాజిట్లు చెల్లించినా ఇంతవరకు ఇళ్ల స్వాధీనం చేయని వారికి వెంటనే చేయాలని, రాజీవ్‌గహకల్ప, టిడ్కో ఇళ్లకు, జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. రాజధాని ప్రాంతంలోని ప్రైవేటు విద్యాసంస్థలలో స్థానిక విద్యార్థులకు రాయితీలు కల్పించాలని, భూసేకరణ చట్టం ప్రకారం ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబట్టకుండా పిపిపి మోడల్ పేరుతో ప్రైవేట్ సంస్థలకు కట్టబట్టే ప్రయత్నం చేస్తున్నారని, వైద్య కళాశాలలు ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, ఎన్.భావన్నారాయణ, ఎన్.నళినీకాంత్, ఎం.రవి, బి.వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్.అరుణ, డి.శ్రీనివాసకుమారి, వి.జవహర్‌లాల్, ఎస్.ఎస్.చెంగయ్య, పి.కృష్ణ, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

హరిత టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు : కాలుష్యం లేని దీపావళి, ఆనందమైన దీపావళి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి దీపావళిపై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శనివారం విడుదల చేశారు. దీపాలను వెలిగించడం మన సంస్కృతిలో భాగమని కాలుష్యానికి కారణమయ్యే టపాసుల జోలికి వెళ్ళవద్దని పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా ప్రజలు హరిత టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో కాలుష్య నియంత్రణమండలి కార్యనిర్వహక ఇంజినీర్ ఎం.డి. నజీనాబేగం, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి కె.విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే 45 మంది మృతి

కారణాలు చెప్పని కూటమి ప్రభుత్వం : వైసిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరుకు సమీపంలోని తురకపాలెంలో అంతు చిక్కని వ్యాధితో వరస మరణాలు, ప్రజలు అస్వస్థతకు గురవుతున్న తీరును వైసిపి నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వివరించారు.

రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు మొండితోక జగన్‌మోహన్‌రావు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు బాలసాని కిరణ్, వేమారెడ్డి, అంబటి మురళీ, డైమండ్ బాబు, గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి తదితరులు కలెక్టర్‌ను కలిసి, తురకపాలెంలో పరిస్థితిని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తురకపాలెం పరిస్థితిపై ఇప్పటికైనా స్పందించాలని, గ్రామానికి వెంటనే ఇన్ఫెక్షన్ స్పెషలిస్ట్‌ను, మందులను పంపాలని కోరారు. గ్రామంలో సురక్షిత తాగునీటిని ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలన్నారు. మెలిడియోసిస్ కారణంగానే ఎక్కువ మంది చనిపోయారని చెబితే ప్రభుత్వం కలుషిత నీరు సరఫరా చేసి వారి మరణాలకు కారణమైందని అంగీకరించాల్సి ఉంటుందని, అందుకే మరణాలు తక్కువగా చేసి చూపుతున్నారని అన్నారు. మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు.

ఫిరంగిపురానికి చెందిన షేక్. ఖాసీం ద్విచక్ర వాహనంపై మేరీకపూడిలో గార్మి పండుగకు కుటుంబం సహా ద్విచక్ర వెళ్తుండగా రేపూడి సమీపంలో ఆగిఉన్న మరో వాహనాన్ని ఢీకొట్టాడు. కాశీంకు తీవ్ర గాయాలు కావడంతో జిజిహెచ్‌కు తరలించారు.

పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి.నెం:87/2022/ఏ1. తేది: 18 -10-2025.

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించిన బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది:27-10-2025 సోమవారము ఉదయం గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	షాపు నెం.	ప్రారంభ ధరావత్తు రూ.	దాఖలు చేయ వలసిన సాల్వెన్సీ
1.	డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	27	10,000/-	1,00,000/-
2.	సూర్యదేవర లక్ష్మీ నారాయణ మున్సిపల్ మినీ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్(రావి చెట్టు దగ్గర)	3	10,000/-	1,00,000/-
3.	శ్రీ మాధవపెద్ది వెంకట రామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	4	10,000/-	1,00,000/-
4.	శ్రీ మాధవపెద్ది వెంకటరామయ్య మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	5	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధృవ పత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు,
తెనాలి పురపాలక సంఘము

నూతన ఉపాధ్యాయులకు రెడ్‌క్రాస్ సత్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా పల్నాడు జిల్లాలో 56 మంది ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థులను మార్కుల కోసమే కాకుండా ఉన్నత విలువలను, సమాజసేవలను విద్యార్థులకు నేర్పి ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దే శక్తి సామర్థ్యం ఉపాధ్యాయులకు ఉందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి, డిఇఒ ఎల్.చంద్రకళ, ఆర్‌డిఒ కె.మధులత మాట్లాడుతూ భవిష్యత్తును మార్చుకునే శక్తిని గురువు మాత్రమే ప్రసాదిస్తాడని, తల్లిదండ్రుల తర్వాత కూడా అంత గొప్ప ఉన్నత స్థానాన్ని సమాజం గురువులకు ఇచ్చిందిని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిపేలా విద్యాబోధన చేయాలన్నారు. రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా చైర్మన్, ఎంఎఎం విద్యా సంస్థల చైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు తమ ఉద్యోగాన్ని వృత్తిలా కాకుండా భావి భారత పౌరులను సమాజానికి అందించే ఉత్తమ బాధ్యతగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ కె.ఎం ఎన్.వి శ్రీనివాసగుప్తా, కోశాధికారి నంద్యాల రాం ప్రసాద్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు బత్తుల మురళి, విన్సెంట్ పాల్, డాక్టర్ సృజనా, భుజంగ రావు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ़ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1ఎ) శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు,** తండ్రి: నాగేశ్వర రావు, ఆర్.ఎస్ నెం. 7/సి, డోర్ నెం. 5-90-57, ఫ్లాట్ నెం. 03, ఫ్లాట్ నెం. 10, నాల్గవ అంతస్తు, యోగేష్ ఎస్టేట్, 5/3, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఏ.పి-522006. **1బి) శ్రీమతి బండ్ల రాధిక,** భర్త: వెంకటేశ్వర రావు, ఆర్.ఎస్ నెం. 7/సి, డోర్ నెం. 5-90-57, ఫ్లాట్ నెం. 03, ఫ్లాట్ నెం. 10, నాల్గవ అంతస్తు, యోగేష్ ఎస్టేట్, 5/3, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఏ.పి-522006. **హామీదారు/ సహ-అబ్లిగెంట్: 2(ఎ) శ్రీ మంచి కలపూడి శ్రీనివాస రావు,** తండ్రి: నరసింహ రావు, ఫ్లాట్ నెం. 6, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 5వ అంతస్తు, రాజేంద్ర నగర్, గుంటూరు, ఏ.పి.-522006 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 39,58,772.87** (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల డెబ్బై రెండు రూపాయల మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 25.07.2025 న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 17-10-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 39,58,772.87** (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల డెబ్బై రెండు రూపాయల మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జ్‌కి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు సిటీ, 5/3, చంద్రమౌళి నగర్, డి.నెం. 7/సి, గుంటూరుకు చెందిన ప్లాట్ నెం. 3, మున్సిపల్ డి.నెం. 5-90-57 మరియు పాత అసెస్‌మెంట్ నెం. 5082, కొత్త అసెస్‌మెంట్ నెం. 20232లో గల ఎకరా 5.87 సెంట్ల విస్తీర్ణం నుండి ఎకరా 3.07 1/2 సెంట్లు విస్తీర్ణంలోని "యోగేష్ ఎస్టేట్"కు హద్దులు: **తూర్పు:** బోడపాటి అరుణ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **పడమర:** మిట్టపల్లి రమేష్ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** బోయపాటి ఆంజనేయులు గారికి చెందిన ఆస్తి. ఈ హద్దుల లోపల గ్రౌండ్‌లో కొలతల ప్రకారం 896.00 చదరపు గజాల విస్తీర్ణంలోని స్థలము మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులు, సులభ హక్కులు, అనుబంధాలు మొదలైనవాటితో సహా.

షెడ్యూల్-బి: మొత్తం 896.00 చదరపు గజాల స్థలంలో అవిభక్త, అనిర్దిష్టమైన మరియు కనబడని వాటా 89.6 చదరపు గజాల స్థలం యొక్క భాగం మరియు "యోగేష్ ఎస్టేట్" యొక్క నాలుగవ అంతస్తులో అంటే స్టిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తుల పైన ఉన్న ఫ్లాట్ నెం. 10 మూడు బెడ్ రూములు కలిగినది, గోడలతో సహా 2000.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, మరియు సుమారు 500.00 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ఏరియా, కామన్ ఏరియాలతో సహా, పైన పేర్కొన్న స్థల భాగానికి మొత్తం నిర్మాణంలో నిర్మించబడింది. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 14278/2014, తేది 25.1.2024). **హద్దులు: తూర్పు:** గ్రౌండ్‌లో ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** గ్రౌండ్‌లో ఖాళీ ప్రదేశం, **పడమర:** కామన్ మెట్లు, కామన్ కారిడార్, కామన్ లిఫ్ట్, **ఉత్తరం:** గ్రౌండ్‌లో ఖాళీ ప్రదేశం.

తేది: 17.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ़ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ యావధేయ రాయల్ ఎంటర్‌ప్రైజెస్,** ప్రొప్రయిటర్: ఇమ్మడి కృష్ణ చైతన్య, తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 12-305, చీరాల రోడ్డు, మద్ది నగర్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **తనఖాదారులు మరియు హామీదారులు: 1. శ్రీ ఇమ్మడి కృష్ణ చైతన్య,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 25-207, 17వ వార్డు, దర్గా వీధి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **2. శ్రీ ఇమ్మడి కృష్ణ చైతన్య,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, కాసు వెంకటరెడ్డి నగర్, మను కొండవారి పాలెం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **3. శ్రీమతి ఇమ్మడి సంయుక్త,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 25-207, 17వ వార్డు, దర్గా వీధి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **4. శ్రీమతి ఇమ్మడి సంయుక్త,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, కాసు వెంకటరెడ్డి నగర్, మను కొండవారి పాలెం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **5. శ్రీమతి ఇమ్మడి విజయ శాంతి,** భర్త: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 25-207, 17వ వార్డు, దర్గా వీధి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **5. శ్రీమతి ఇమ్మడి విజయ శాంతి,** భర్త: ఇమ్మడి సత్యనారాయణ, సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, కాసు వెంకటరెడ్డి నగర్, మను కొండవారి పాలెం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 45,13,742.88** (అక్షరాలా నలభై ఐదు లక్షల పదమూడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 28.08.2024 న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 17-10-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 45,13,742.88** (అక్షరాలా నలభై ఐదు లక్షల పదమూడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జ్‌కి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి 1: పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ పరిధి, పురుషోత్తమపట్నం గ్రామం, బ్లాక్ నెం: 37, దగ్గరి డోర్ నెం: 37-375 లో ఉన్న 2360.63 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న నివాస ఖాళీ స్థలము. దీని రివైజ్డ్ డి. నెం: 336-2-ఎ-3 (పాత డి. నెం: 336/2ఎ3, 2ఎ4 & 2సి2) గా ఉంది. ఇది శ్రీ ఇమ్మడి కృష్ణ చైతన్య గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** నూనె పానకాలు మాన్యం గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** విడదల చిన్న సత్యం గారికి చెందిన ఆస్తి, **పడమర:** ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** 18 అడుగుల వెడల్పు గల బజారు (రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3382/2018 తేది 05/06/2018, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట).

ఆస్తి 2: పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ పరిధి, పురుషోత్తమపట్నం గ్రామం, బ్లాక్ నెం: 25, దగ్గరి డోర్ నెం: 25-205 లో గల 55.00 చదరపు గజాలు విస్తీర్ణంలోని నివాస ఖాళీ స్థలము. దీని రివైజ్డ్ డి. నెం: 148/ఎ/సి (పాత డి. నెం: 148/సి) గా ఉంది. ఇది శ్రీమతి ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** మిర్యాల వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** బజారు (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1486/2008 తేది 11/04/2008, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1423/2017 తేది 27/03/2017, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట).

ఆస్తి 3: పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ పరిధి, పురుషోత్తమపట్నం గ్రామం, బ్లాక్ నెం: 25, దగ్గరి డోర్ నెం: 25-205 లో గల 55.00 చదరపు గజాలు విస్తీర్ణంలోని నివాస ఖాళీ స్థలము. దీని రివైజ్డ్ డి. నెం: 148/ఎ/సి (పాత డి. నెం: 148/సి) గా ఉంది. ఇది శ్రీమతి ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** కొత్త వెంకటరత్నంకు చెందిన ఆస్తి మరియు బజారు, **దక్షిణం:** మిర్యాల వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** బజారు (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1487/2008 తేది 11/04/2008, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1424/2017 తేది 27/03/2017, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట). (ఆస్తి- 2 & 3: దస్తావేజుల ప్రకారం మొత్తం 110 చదరపు గజాలు (55.00 ం 55.00) గా ఉంది, కానీ పొందిన విలువ ప్రకారం 78 చదరపు గజాలు మాత్రమే పరిగణించబడింది).

తేది: 17.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
Creditor I.P. No. 10/2025

Aramandla Nirmala Devi ... Petitioner /Creditor
Vs
Yalavarthi Alivelu Alias Alivelu Mangamma and others .... Respondents / Debtors

To,
R1 : Yalavarthi Alivelu @ Alivelu Mangamma W/o Gopichand, House wife, R/o Door No. 20-5-2A, Ramalingeswara Pet, Tenali-1
R2 : Yalavarthi Poorna Kumari W/o Late Venkata Krishna Prasad, Properties, R/o Door No. 20-5-2A, Ramalingeswara Pet, Tenali-1
R3 : Yalavarthi Lakshmi Sudha, D/o Late Venkata Krishna Prasad, R/o Door No. 20-5-2A, Ramalingeswara Pet, Tenali-1

పై నెంబరు క్రెడిటార్ ఐ.పి.లో 1, 2, 3 రెస్పాండెంట్లు అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణంగా సదరు కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు పంపమని ఆర్డరు వేస్తూ ది. 27-10-2025కి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ అడ్వకేటుగారి ద్వారా గానీ శ్రీకోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పై నెంబరు గల క్రెడిటార్ ఐ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 27-10-2025

తాడిబోయిన శ్రీనివాసరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
తెనాలి. సెల్ : 9848363744

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.A. No. 8/2024 in E.P. No. 89/2019 in O.S. No. 473/2014

బిట్వీన్ :
Pathan Sadiq Ali Khan ... పిటీషనర్/ క్లయిమెంట్
ఎదిరి
1) Habib Khatun Bebi (died) DHR
2) Pathan Mahabubi (2nd JDR)
and others .... రెస్పాండెంట్స్

To,
R7 : Shaik Sandhanee, S/o Shaik Babu Saheb, Dr. No. 18-8-26, Islam Pet, Tenali, Guntur dist.

పై నెంబరు ఇ.పి.లో E.A. No. 8/2024 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకో నందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 06-11-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది :06-11-2025

Pathan Sadiq Ali Khan,
In - Person,Petitioner / claimant
Tenali Cell : 9912191439

COURT NOTICE
IN THE COURT OF THE HON□BEL PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) : TENALI
OS NO: 273/2023

Between :
Jonnala Srinivasa Reddy & other .... plaintiffs.
And
Kusam siva Reddy (died) & others ..... Defendents

To,
D2 : Kusam. Padma W/o Late Sakala Reddy, R/o. # 1-72, Ramachandrapalem Village, Mangalagiri Mandal
D3 : Kusam Avinash Reddy S/o Late Sakala Reddy, R/o / # 1-72, Ramachandra palem Village, Mangalagiri Mandal.
D4 : Kusam Venkatarami Reddy S/o Late Sakala Reddy R/o / # 1-72, Ramachandra palem Village, Mangalagiri Mandal.
D6 : Kusam Nagamma W/o Late Kusam Siva Reddy, R/o .# 11-133, Yadavapalem Bazaar, vallabhapuram, kollipara Mandal.
D7 : Kusam Srinivasa Reddy, S/o Late Kusam Siva Reddy, R/o.# 11-133, Yadava palem Bazaar, Vallabhapuram, Kollipara Mandal.
D8 : Kusam Chandra Sekhara Reddy S/o Late Kusam Siva Reddy, R/o.# 11-133, Yadavapalem Bazaar, Vallabhapuram, Kollipara Mandal
All Defendents are Guntur Disticrt.

పై నెంబర్ దావాలో (Amendment Plaint) పై మీకు శ్రీ కోర్టువారి ద్వారా, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణమున పై కోర్టువారి ఆర్డరు ప్రకారము మీ నోటీసులకై పబ్లికేషన్ ద్వారా ది. 11-11-2025 నకు పై కోర్టులో వాయిదా ఉన్నది. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ముందు మీరు కాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ అడ్వకేటు ద్వారా మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 11-11-2025

ఇట్లు
పాలడుగు వెంకటేశ్వర్లు,
తెనాలి ప్లెయింటిఫ్స్ తరుపు న్యాయవాది, తెనాలి.
గుంటూరు. సెల్ నెం. 9849127932.

సైబర్‌క్రైమ్‌పై అభ్యుదయలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజిలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామాంజనేయ, హెడ్ కానిస్టేబుల్ రాజకిషోర్ కోటేశ్వర రావు పాల్గొని విద్యార్థులకు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్, యాప్‌లు, ఎపికె ఫైల్స్, సైబర్ స్టాకింగ్, హ్యాకింగ్‌పై జరిగే మోసాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బిఎస్ఆర్‌కె ప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. DIST. JUDGE:: GUNTUR
G.W.O.P. No. 1373 / 2025

Between:
Vajrala Sirisha W/o. Late Vijaya Bhaskara Reddy, R/o. Ankireddypalem(V),Guntur City&Dt. ....Petitioners
And
Nil .... Respondents

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు తమ మైనరు కుమారుడు అయిన వజ్రాల రేవంత్ రెడ్డి యొక్క విద్యా బుద్ధులు, బాగోగులు, పోషణ వగైరాలు కొరకు దిగువ షెడ్యూలు దాఖలా అనిర్దిష్టపు అవిభాజ్యపు ఆస్తిలో మైనరు తాలూకు 1/3వ వంతు ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కోరుతూ పిటీషను దాఖలుచేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపు కొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.31-10-2025**కి వాయిదావేసినారు.కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టు వారి యెదుట హాజరై తెలుపుకొనగలరు.

Schedule: An extent of Ac.0.87.1/2 cents of dry land out of Ac.1.40 cents situated in D.No.104/A of Ankireddypalem(V), Guntur Municipal Corporation area, Nallapadu Sub.Dt, Guntur District, within the following boundaries;**East:**Land of Vanukuri Subba Reddy and others **South:**Land of Vajrala Ravindranadh Reddy, **West:**Land belongs to Janachaitanya, **North:**Land of Vajrala Seetharami Reddy and others. Within the above boundaries an extent of Ac.0.87./2 cents wherein the minor/ward is having undivided unspecified 1/3rd share

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:31-10-2025

మూలె వెంకట సుబ్బారెడ్డి, పిటీషనరు తరపు అడ్వకేటు,
జిల్లాకోర్టు ఎదురు, గుంటూరు. సెల్ : 9989522328

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.843/2025 ఇన్ ఒ.యస్.నెం.208/2024

బిట్వీన్:
కళ్ళం సాంబ్రాజ్యం ....పిటీషనరు/వాది
మరియు
షేక్ మదార్ మొహీద్దీన్ @ జిలాని ... రెస్పాండెంటు/ప్రతివాది

టు,
షేక్ మదార్ మొహీద్దీన్ @ జిలాని, తండ్రి.హాజీ బిక్కు సాహెబ్, నివాసం.పొత్తూరివారితోట, గుంటూరు.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.పిటీషనులో రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది. 28-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:28-10-2025

భట్రాజు కృష్ణ కిషోర్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE COURT AT NARASARAO PET
O.S. No. 35/2021

Between :
Kasukurthi Venkata Ramanjaneyulu S/o satyanarayana Deaf & Dumb being represented by Guardian Wife Kasukurthi Venkata Naga Padmavathi ..... Plaintiff
AND
Kasukurthi Satyanarayana and others ... Defendants

To,
Thota Subbayamma W/o Anjaneyulu, aged 46 years, Bukkapuram Village, Hamlet of Chandavaram, Nadendla Mandal, Palnadu District.

పై నెంబరు గల దావాలో మీరు 6వ ప్రతివాదివై ఉన్నారు. మీకు వాది ఈ నెంబరు గల దావాలో ఎన్నిసార్లు కోర్టుద్వారా నోటీసులు పంపినను మీరు కావాలని దురుద్దేశ్యంతో మీరు కోర్టుద్వారా నోటీసులు తీసుకొనక పోవుటచే కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డరు చేసినారు. కనుక మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన గలరు.

By Order of the Court

వాయిదాతేది : 14-11-2025

Advocate for Plaintiff
G.Sudheer Kumar,
Advocate, Narasaraopet

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1ఎ) మెస్సర్స్ బాలాజీ కాటన్ అగ్రోస్,** ఆర్.ఎస్ నెం. 7/సి, డోర్ నెం. 5-90-57, ప్లాట్ నెం. 03, ఫ్లాట్ నెం. 10, ఫోర్త్ ఫ్లోర్, యోగేశ్ ఎస్టేట్, 5/3, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఏపి-522006. **1బి) శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు,** తండ్రి: నాగేశ్వర రావు (ప్రొప్రయిటర్), ఆర్.ఎస్ నెం. 7/సి, డోర్ నెం. 5-90-57, ప్లాట్ నెం. 03, ఫ్లాట్ నెం. 10, ఫోర్త్ ఫ్లోర్, యోగేశ్ ఎస్టేట్, 5/3, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఏపి-522006. **హామీదారులు/కో-ఆబ్లిగెంట్స్: 1. శ్రీమతి మంచికలపూడి రజని,** భర్త: శ్రీనివాస రావు, ఫ్లాట్ నెం. 109, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, రాజేంద్ర నగర్, 5వ లేన్, గుంటూరు, ఏపి-522007. **2. శ్రీ మంచికలపూడి శ్రీనివాస రావు,** తండ్రి: నరసింహ రావు, ఫ్లాట్ నెం. 109, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, రాజేంద్ర నగర్, 5వ లేన్, గుంటూరు, ఏపి-522007. **3. శ్రీ ఆలపాటి గోపాల కృష్ణ,** తండ్రి: నాగేశ్వర రావు, ఫ్లాట్ నెం. ఏ-బి2, హనీ హోమ్స్, సత్యనారాయణపురం, గుంటూరు, ఏపి-522006. **4. శ్రీమతి బండ్ల రాధిక,** భర్త: వెంకటేశ్వర రావు, ఫ్లాట్ నెం. 504, పల్లవి హైట్స్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఏపి. **5. శ్రీమతి ఆలపాటి లక్ష్మి సంయుక్త,** భర్త: రవి కుమార్, ఫ్లాట్ నెం. ఏ4, నారాయణ విస్టా, డి నెం. 3-29-32, కృష్ణ నగర్ పార్క్ దగ్గర, గుంటూరు, ఏపి-522006. **6. శ్రీ ఆలపాటి రవి కుమార్,** తండ్రి: నాగేశ్వర రావు, ఫ్లాట్ నెం. ఏ4, నారాయణ విస్టా, డి.నెం. 3-29-32, కృష్ణ నగర్ పార్క్ దగ్గర, గుంటూరు, ఏపి-522006. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 28,76,72,723.06 (అక్షరాలా ఇరవై ఎనిమిది కోట్ల డెబ్బై ఆరు లక్షల డెబ్బై రెండు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయల ఆరు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 25.07.2025** న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 17-10-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 28,76,72,723.06 (అక్షరాలా ఇరవై ఎనిమిది కోట్ల డెబ్బై ఆరు లక్షల డెబ్బై రెండు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయల ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం. 1: ఏపి, గుంటూరు జిల్లా, స్తంభాలగరువు నుండి తురకపాలెం రోడ్డుకు సమీపంలో, చైతన్య కాలేజ్ హాస్టల్ భవనం దగ్గర, పెదపలకలూరు, ఆర్.ఎస్. నెం. 371/సి మరియు 367/బి3లో ఉన్న ఎకరా 1.79 సెంట్ల నివాస భూమి శ్రీమతి ఆలపాటి లక్ష్మి సంయుక్త, భర్త: రవి కుమార్ గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1470/2003, తేది 31.03.2003). **ఆస్తి హద్దులు: తూర్పు:** 60 అడుగుల వెడల్పు ప్రభుత్వ డొంక, **పడమర:** మన్నవ భారతమ్మ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** ఆక్రమణలో ఉన్న పాత రైల్వే లైన్, **దక్షిణం:** ఆలపాటి మోహిని దేవి గారికి చెందిన ఆస్తి.

ఆస్తి నెం. 2: ఏపి, గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, అభినందన ప్లాట్స్ ప్రక్కన, సోలార్ ప్లాంట్ సమీపంలో, కొమ్మలపాటి శ్రీధర్ వెంచర్‌లో ఆర్.ఎస్. నెం. 642/ఎఫ్, 653లో ఉన్న ఎకరా 6.19 సెంట్ల ఖాళీ భూమి శ్రీ ఆలపాటి గోపాల కృష్ణ, తండ్రి: నాగేశ్వర రావు & శ్రీ ఆలపాటి రవి కుమార్, తండ్రి: నాగేశ్వర రావు గార్ల పేరున కలదు. (రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెం. 65/2002, తేది 12.09.2002). **ఐటమ్ నెం.ఎ:** (రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెం. 65/2002, తేది 12.09.2002, ఆర్.ఎస్. నెం. 642/ఎఫ్‌లో ఉన్న హద్దులు): **తూర్పు:** సుంకర నరసింహం మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** కనిగుల్ల్వాల జోషి చంద్రనాథ్ మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** గోగినేని లక్ష్మి కాంతమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** పోరంబోకు ఆస్తి, విస్తీర్ణం: ఎకరా 5.05 సెంట్లు. **ఐటమ్ నెం.బి:** (రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెం. 65/2002, తేది 12.09.2002, ఆర్.ఎస్. నెం. 653లో ఉన్న హద్దులు): **తూర్పు:** వాగు, **పడమర:** వాగు, **ఉత్తరం:** కమ్మెల సాంబశివ రావు మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** వాగు, విస్తీర్ణం: ఎకరా 1.14 సెంట్లు.

తేది: 17.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ లత ఎంటర్‌ప్రైజెస్,** ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి వెదురుపాక పుష్ప చంద్రిక, డోర్ నెం. 8-57, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. **తనఖాదారులు మరియు హామీదారులు: 1. శ్రీమతి వెదురుపాక పుష్ప చంద్రిక,** డోర్ నెం. 8-57, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. **2. శ్రీ మోటూరు రవి కుమార్ (హామీదారు),** తండ్రి: ఎం. సత్యనారాయణ, డి.నెం. 54-14/1, పి.నెం. 9, రోడ్ నెం. 11/ఎ, భారతి నగర్, విజయవాడ-522008. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 49,87,760.40** (అక్షరాలా నలభై తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల అరవై రూపాయల మరియు నలభై పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 09.05.2019 న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 17-10-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 30.09.2025 నాటికి రూ. 85,52,978.82** (అక్షరాలా ఎనభై ఐదు లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయల మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి: గుంటూరు జిల్లా, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం మరియు పంచాయతీలో ఉన్న ప్లాట్ నెం. 14, 51, 52, 63, మరియు 91, ఎల్.పి. నెం. 8/2016/జి.ఎన్.టి, పాత ఆర్.ఎస్ నెం. 5-సి1డి, సబ్-డివిజన్ తర్వాత డి. నెం. 5-సి1డి1, 5-సి1డి2ఎ, 5-సి1డి2బి1లో మొత్తం 1125.12 చదరపు గజాల ఇంటి స్థలము. నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉన్న ఈ ప్లాట్లు ఈ క్రింది హద్దుల లోపల ఉన్నాయి.

1వ ఐటమ్: ప్లాట్ నెం. 14, 244.44 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 15 - 44 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 13 - 50 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 44 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు -50 అడుగులు.

2వ ఐటమ్: ప్లాట్ నెం. 51, 183.33 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 64 -33 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 50 - 50 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 33 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 52 - 50 అడుగులు.

3వ ఐటమ్: ప్లాట్ నెం. 52, 244.44 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 63 - 44 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 51 - 50 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 44 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 50 అడుగులు.

4వ ఐటమ్: ప్లాట్ నెం. 63, 244.44 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 44 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 64 - 50 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 52 - 44 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 50 అడుగులు.

5వ ఐటమ్: ప్లాట్ నెం. 91, 208.47 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 33.05 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 92 - 53.10 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 72 - 33 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 90 - 59.02 అడుగులు.

తేది: 17.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ అను ఐరన్ సెంట్రింగ్ సప్లయర్స్,** ప్రొప్రయిటర్ తొట్టెంపూడి మస్తానమ్మ, డి.నెం.7-2, వెలమవారిపాలెం, వేటపాలెం, నగరం మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522268. **2. తొట్టెంపూడి మస్తానమ్మ,** డి.నెం. 7-2, వెలమవారిపాలెం, వేటపాలెం, నగరం మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522268. **తనఖాదారులు / హామీదారులు: శ్రీ కొండ్రాజు జయ భరత్,** డి.నెం. 12-8-23, మంగళబావి వీధి, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522410 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 01.11.2021 నాటికి రూ. 58,42,923/-** (అక్షరాలా యాభై ఎనిమిది లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 06.11.2021 న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 17-10-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 58,42,923/-** (అక్షరాలా యాభై ఎనిమిది లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి 1: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, పాత గుంటూరు, క్రిస్టియన్ పేట, వార్డు నెం. 6 (పాత) మరియు 17 (కొత్త), బ్లాక్ నెం. 6, దగ్గరి డోర్ నెం. 16-6-21, టి.ఎస్ నెం. 449 లో గల 109 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస ఖాళీ స్థలం శ్రీ కె. జయభరత్ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు (19.00), **దక్షిణం:** మాతంగి సుందర రావు మరియు రాజారావుకు చెందిన ఆస్తి (52.00), **పడమర:** మాతంగి మస్తాన్ గారికి చెందిన ఆస్తి (19.00), **ఉత్తరం:** ఉమ్మడి దారి (52.00). (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9786/2017, ఎస్ఆర్ఓ గుంటూరు).

ఆస్తి 2: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, పాత గుంటూరు, క్రిస్టియన్ పేట, వార్డు నెం. 6 (పాత) మరియు 17 (కొత్త), బ్లాక్ నెం. 6, దగ్గరి డోర్ నెం. 16-6-21, టి.ఎస్ నెం. 449 లో గల 54.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస ఖాళీ స్థలం శ్రీ కె. జయభరత్ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** మిర్యాల వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** బజారు. (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నెం. 9787/2017, ఎస్ఆర్ఓ గుంటూరు).

తేది: 17.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలను పెంచండి

మాచర్ల ఆస్పత్రిని సందర్శించిన పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి - మాచర్ల

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సూచించారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని కలెక్టర్ శనివారం సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది తీరుపై రోగులతో మాట్లాడారు. వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్స్ ఉదయభాను, ప్రకాష్ ఉన్నారు.

వాలీబాల్ జిల్లా జట్టుకు వాగ్దేవి విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన అండర్-19 వాలీబాల్ పోటీల్లో తమ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు పల్నాడు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు శనివారం తెలిపారు. తమ కళాశాల నుంచి 9 మంది పోటీల్లో పాల్గొన్నారని, బాలుర విభాగంలో దోసపాటి అనిల్, బాలికల విభాగంలో కోలకలూరి అనూహ్య ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 31, వచ్చేనెల 1, 2 తేదీల్లో పలమనేరు జెడ్‌పి పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో తమ విద్యార్థులు పల్నాడు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. ఎంపికైన వారిని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి అచ్యుతరావు, పీడీ రాయల ఆంజనేయులు అభినందించారు.

కేసులేమీ ఉండవు.. కాపాడండి.. : ఎస్పీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (రెంటచింతల)

రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కొనఊపిరితో ఉన్నవారిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, క్షతగాత్రులను తక్షణమే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించాలని, కేసులు గురించి భయపడొద్దని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. ఇలా సాయం చేసిన వారికి గుడ్ సమరిటన్ చట్టం అండగా ఉండడంతోపాటు నగదును బహుమతిగా ఇస్తారన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని పోలీసుస్టేషన్‌ను ఎస్పీ శనివారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, సిబ్బంది నివసించే క్వార్టర్లను పరిశీలించి సదుపాయాలను గురించి ఎస్ఐ సిహెచ్ నాగార్జునను వివరాలడిగారు. కానిస్టేబుళ్లతో వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యలేమైనా ఉన్నాయా? అని అడిగారు. ఫ్యాక్షన్ నెలకొన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్ఐను ఆదేశించారు.

సర్దుకుంటే కొంచెం.. రాకపోకలకు చాలా ఉపశమనం..

కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ జాం

ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన అంబులెన్సు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని ప్రధాన సెంటరైన అంబేద్కర్ కూడలి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారి నిత్యం ట్రాఫిక్‌తో ఎంతో రద్దీగా వుంటుంది. అంబేద్కర్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి 200 మీటర్లు దూరం వుంటుంది. ఈ కొద్ది దూరంలోనే రోడ్డుకు ఇరువైపుల కిరాణా షాపులు, మెడికల్ షాపులు, పండ్ల కొట్లు, అటవిశాఖ కార్యాలయం, కూరగాయల మార్కెట్, వ్యవసాయ పరికరాలు తయారుచేసే కొలిమిలు, టిఫిన్, మాంసపు కొట్లతో పాటు పూలు, పండ్లు, అరిటి కాయలు అమ్మే తోపుడు బండ్లు వుంటాయి. దాంతో ఈ రహదారి నిత్యం జనంతో కిక్కిరిసి వుంటుంది. పాత మాచర్ల (ఓల్డ్ టౌన్), చెన్నకేశవస్వామి గుడి, వినాయకగుట్ట ప్రాంతాలకు, లింగాపురం, జమ్మలమడక గ్రామాలకు వేళ్లే వారికి కూడా ఇదే ప్రధాన రహదారి. ట్రాఫిక్ రద్దీవల్ల వాహనదారులు, పాదచారులకు నిత్యం గొడవలొస్తున్నాయి. ప్రమాదాలూ జరుగుతున్నాయి. ఈ కొద్ది దూరం దాటాలంటే తలప్రాణం పోతోందని స్థానికులంటున్నారు.

సమస్యేక్కడా..

తెల్లవారుజామున మూడు గంటల నుండి కూరగాయల మార్కెట్ వద్ద రద్దీ ప్రారంభమవుతుంది. హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు కూరగాయలు లోడ్, అన్‌లోడ్ సమయంలో వాహనాలను రోడ్డుపై నిలుపుతారు. ఉదయం ఏడు గంటల వరకు ఈ హడావుడి వుంటుంది. ఇక్కడి వరకు పెద్దగా సమస్య లేదు. ఆ తరువాత నుండి పట్టణ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల వారు కూరగాయల కొనుగోలుకు మార్కెట్‌కు తరలివస్తారు. వీరి వాహనాలతో రద్దీ తీవ్రమవుతుంది. దీనికి తోడు కూరగాయల మార్కెట్ ప్రవేశ ద్వారం వద్ద రోడ్డుపై వాహనం నిలిపి అమ్ముకునేవారు.. ప్రస్తుతం ఆయన రోడ్డుపైనే చిన్నపాటి నిర్మాణం చేపట్టి వ్యాపారం చేస్తుండడంతో 30 అడుగుల రోడ్డు కాస్తా 15 అడుగులైంది. అంతేగాక కొనుగోలుదారులు చేరటంతో ఆ రోడ్డు 10 అడుగుల రోడ్డుగా మారుతోంది. దీని ఎదురుగా ఉల్లిపాయల దుకాణాలున్నాయి. వారుకూడా రోడ్లపై విక్రయిస్తుంటారు. ఇలా రోడ్డు మొత్తం ఉండడంతో ట్రాఫిక్ చిక్కులొస్తున్నాయి. రోడ్డుకు మరో వైపున కిరాణా షాపులు, మాంసపు దుకాణాలున్నాయి. దుకాణదార్లతోపాటు వాటికి వచ్చివెళ్లేవారి వాహనాలూ అక్కడే ఉంటున్నాయి. వీటిని దాటుకొని ముందుకెళ్తే రోడ్డుపై ఉండే పూలు, పండ్లు, అరటికాయల తోపుడు బండ్లను దాటుకుని వెళ్లడం పాదచారులకు సైతం కష్టంగా మారుతోంది. పాఠశాలలు, వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు తెరిచే సమయంలో ఉదయం 8-10, సాయంత్రం 5-7 గంటల మధ్య 200 మీటర్లు దూరంగల ఈ రోడ్డు దాటాలంటే 10 నిమిషాలు పైనే పడుతుంది. ఆ తరువాత సమయాల్లో కూడా ఎప్పుడూ రద్దీగా వుంటుంది. ఈ పరిస్థితుల వల్ల ముఖ్యంగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. 100 గ్రామాలకు మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రే పెద్ద ఆసుపత్రి. ప్రతిరోజూ 500 మంది రోగులు వస్తూంటారు. ఈ ట్రాఫిక్‌ను తప్పించుకొని రావటానికి రోగులకు కష్టతరంగా మారింది. అత్యవర సమయాల్లో పేషెంట్లను తరలించే అంబులెన్సులు సైతం ఈ ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయి.

పరిష్కారమిలా..

తోడుపు బండి చిన్న వ్యాపారులు నష్టపోకుండా గతంలోనే పోలీసులు తోపుడు బండ్ల వారికి కూరగాయల మార్కెట్ గోడకు ఆనుకొని మార్జిన్ వేసి అక్కడే బండ్లు పెట్టి విక్రయించుకోవాలని సూచించారు. దీన్నెవరూ పాటించటం లేదు. పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడే తోపుడు బండ్లన్నీ రోడ్డు మార్జికు వెళతాయి. తర్వాత యథావిధిగానే రోడ్డుపైకి వస్తున్నాయి. కొంత ఆ మార్జిన్ కూడా ఆక్రమణకు గురైంది. తోపుడు బండ్లువారు రోడ్డు మార్జిన్‌లో ఉండేట్లు నిత్యం పర్యవేక్షిస్తే ఎవరికీ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

నూరుశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలి : డిఇఒ

ప్రజాశక్తి - నకరికల్లు : పదో తరగతి విద్యార్థులకు సిలబస్ త్వరగా పూర్తిచేసి వారితో రివిజన్ చేయించాలని, నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి టీచర్ బాధ్యత తీసుకోవాలని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంకద్రకళ అన్నారు. నకరికల్లులోని వంగా వెంకటరెడ్డి జెడ్‌పి పాఠశాలలో శనివారం జరిగిన క్లస్టర్ సమావేశానికి డిఇఒ హాజరై మాట్లాడారు. ప్రాథమిక విద్యా ప్రమాణాల బలోపేతం, విద్యార్థుల అభ్యాసం నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధ్యాయుల బాధ్యతలు, పాఠశాలల అభివృద్ధిపై చర్యలు తదితర అంశాలపై వివరించారు. ఎంఇఒ ఎన్.సుందర్రావు, హెచ్ఎం శ్రీనివాసరావు, మండల కో-ఆర్డినేటర్ బి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రాయితీపై సోలార్ ప్యానెళ్లు

విద్యుత్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీలు

నరసరావుపేట

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, ఈపూరు, కారంపూడి

సోలార్ విద్యుత్ వినియోగం, ఉపయోగాలపై పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని విద్యుత్ శాఖ కార్యాలయం నుండి శివుడు బొమ్మ సెంటర్ మీదుగా ప్లకార్డులతో విద్యుత్ శాఖ సిబ్బంది ర్యాలీ చేశారు. విద్యుత్ శాఖ జిల్లా అధికారి డాక్టర్ ప్రత్తిపాటి విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంబోట్లు మాట్లాడారు. గృహ వినియోగదారులకు అదనపులోడు ఉంటే 50 శాతం రాయితీ ద్వారా లోడు క్రమబద్ధీకరణ పథకాన్ని తెచ్చినట్లు చెప్పారు. ర్యాలీలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్లు రఫీ సురేంద్ర బాబు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు సాంబశివరావు, మౌళి, ప్రసాద్ పాల్గొన్నారు. మాచర్ల పట్టణంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు స్థానిక కరెంటు ఆఫీస్ వద్ద నుండి బస్ స్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సింగయ్య మాట్లాడుతూ సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకోవడం వల్ల విద్యుత్ బిల్లు భారం తగ్గుతుందని, అంతేకాకుండా ప్రభుత్వం కూడా రూఫ్‌టాప్ నిర్మించుకున్న వారికి ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని ఇస్తుందని, దీన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గృహ వినియోగదారులు ఈ పథకం ద్వారా సోలార్‌ను ఏర్పాటు చేసుకుంటే వారికీ విద్యుత్ బిల్లులో భారం తగ్గుతుందని, అతితక్కువగా విద్యుత్ బిల్లు వస్తుందని వివరించారు. సోలార్ నిర్మించుకునే గృహ వినియోగదారులకు బ్యాంకులో రుణ సదుపాయం కల్పిస్తుందని చెప్పారు. మండల కేంద్రమైన ఈపూరులో విద్యుత్ శాఖ సిబ్బంది, మోడల్ స్కూల్ విద్యార్థులు స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం నుండి ఈపూరు ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ ఎ.ఉమాదేవి మాట్లాడుతూ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఒక్కసారి పెట్టుబడితో 25 ఏళ్ల పాటు ఇంటికి ఉచిత విద్యుత్ పొందటంతో పాటు అదనపు విద్యుత్‌తో ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఏఈ ఎస్.గాంధీ బాబు మాట్లాడుతూ మూడు కిలో వాట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.78 వేలు రాయితీ ఇస్తుందన్నారు. ప్రజలు సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ఆసక్తి చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో లైన్‌మెన్‌లు, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. కారంపూడిలో విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బస్‌స్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. విద్యుత్ శాఖ లైన్‌మెన్ వై.గోపాల్ మాట్లాడుతూ వివిధ అంశాలను వివరించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ గౌరీశంకర్, సబ్ ఇంజినీర్ సిద్దేశ్వరరావు, లైన్‌మెన్లు హరికృష్ణ, పరమేశ్వరరావు, ఎఎల్ఎం కామేశ్వరరావు, బాషా, అబ్బాస్, సాంబయ్య, అరుణ, నాగ లక్ష్మి, సైదారావు, శ్రీను నాయక్, సెల్వరాజు పాల్గొన్నారు.

కారంపూడి

ఈపూరు

మాచర్ల

వైద్య సేవలు విస్తృతం చేయాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో వైద్యసేవలు విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఔట్‌పేషెంట్ (ఓ.పి) సేవలు మెరుగుపడాలని, ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యకలాపాలను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్షించారు. కొల్లిపర సిహెచ్‌సీలో ఒక్క ప్రసవం కూడా కాకపోవడం, పొన్నూరులో 10, ప్రత్తిపాడులో ఒక ప్రసవం మాత్రమే జరగడం పట్ల ప్రశ్నించారు. పొన్నూరులో 80 శాతం ఓ.పి ఉండటం, మిగిలిన ఆసుపత్రుల్లో 50 శాతం వరకు ఉండటం, జిల్లా ఆసుపత్రిలో సైతం 58 శాతం మాత్రమే ఉండటాన్ని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. అవసరమైతే వైద్యులను సర్దుబాటు చేయాలని తద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పేద ప్రజలు ఎక్కువగా సేవలు పొందటానికి ఏర్పాటు చేసిన వైద్యకేంద్రాల్లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వైద్యసేవలు అందించడం అవశ్యం అన్నారు. ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్న సంగతిని గుర్తించాలని చెప్పారు. రాష్ట్రీయ బాలస్వస్త్యా కార్యక్రమం క్రింద వివిధ కారణాల వలన వయస్సుకు తగిన ఎదుగుదల, బరువులేని చిన్నారులను గుర్తించి విశ్లేషణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎంత మంది చిన్నారులకు చికిత్స చేయించారని ప్రశ్నించారు. దీపావళి అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డెంగీవంటి వ్యాధుల ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందుగానే అన్ని నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణుల పట్ల పర్యవేక్షణ ఉండాలని, గర్భం దాల్చిన వెంటనే నమోదు కావాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆశాస్థాయి నుంచి ప్రతిరోజు పర్యవేక్షణ జరగాలన్నారు. నివారించ దగ్గ మాత మరణాలు జరిగితే ఆశా, ఏఎన్ఎంతో సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణీల్లో రక్త హీనత లేకుండా చూడాలని, పౌష్టిక ఆహారం పక్కాగా అందాలని అన్నారు. ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్‌-ఎస్‌వి రమణ ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిని గూర్చి వివరించారు. డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణులు 21 శాతం ఉన్నారన్నారు. వీరి నమోదు 74 శాతం పూర్తి అయిందన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగారావు మాట్లాడుతూ కొన్ని వైద్య పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కొల్లిపర సి.హెచ్.సిలో రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు లైసెన్స్‌కు దరఖాస్తు చేశామన్నారు. తెనాలిలో ఉన్న జిల్లా ఆసుపత్రికి బ్లడ్ కాంపోనెంట్ యూనిట్ మంజూరు అయిందన్నారు. మందుల కొరత లేదని, జిల్లా ఆసుపత్రిలో 104 రకాల పరీక్షలు, సిహెచ్‌సిలలో 72 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో రూ.47 కోట్లతో ఎం.సి.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం జరుగుతోందని, 75 శాతం పనులు పూర్తి అయ్యాయని వివరించారు.ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్ మాట్లాడుతూ జిల్లాలో 94 ఆసుపత్రులు ఎన్‌టిఆర్ వైద్య సేవ క్రింద నమోదై ఉన్నాయని వాటిలో 34 సమ్మెలో పాల్గొంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం వస్తున్న కేసులను సమ్మెలో పాల్గొనని ఆసుపత్రులకు పంపిస్తున్నామని, ఇప్పటి వరకు ఎటువంటి దుర్ఘటనలు జరగలేదని వివరించారు. జిల్లాలో 6.06 లక్షల ఎన్.టి.ఆర్ వైద్య సేవ కార్డులు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవంపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్, చెక్ లను పంపిణీ చేశారు. సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు చెప్పిందే చేస్తారు

పాలక పార్టీల్లాగా అబద్ధాలు చెప్పరు : సిపిఎం

ప్రజాశక్తి- తాడేపల్లి

కమ్యూనిస్టులు నిజాలు మాట్లాడతారు. చెప్పిందే చేస్తారు. అదే సిపిఎం సూత్రబద్ధ రాజకీయ వైఖరికి నిదర్శనం అని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని ఎంటిఎంసి కార్యాలయం వద్ద పేదలు ఇంటి స్థలం కోసం వేలాదిగా తరలి వచ్చారు. సమస్య ప్రాధాన్యత పాలకులకు అర్థమయ్యేటట్లు చెప్పారు. ఇదే అధికార పార్టీకి జర్నించుకోలేని పరిస్థితి తెచ్చి పెట్టింది. మంగళగిరి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నారని మీడియాలో ఊదర గొడుతున్న తమ్ముళ్లకు ఇంటి స్థలానికి కదిలిన జనాన్ని చూసి అసూయ కలిగినట్లు ఉంది. అందుకే ఆ పార్టీకి చెందిన సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్ల సిపిఎంపై బురద జల్లే ప్రయత్నం చేశారు. "సొంత ఇంటి కోసం అర్జీలు సచివాలయ పరిధిలో తీసుకుంటున్నారు అని సిపిఎం చేస్తున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవము లేదు. కావున స్థానికులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అటువంటి సమాచారం ఏదైనా ఉన్న యెడల వార్డ్ గ్రూపులో తెలియపరచడం జరుగుతుంది. దయచేసి స్థానికులు గమనించగలరు." సిపిఎం ఎక్కడ ఇంటి స్థలాల అర్జీలు సచివాలయం పరిధిలో తీసుకుంటున్నారని చెప్పలేదు. గత 20 రోజుల నుండి తాడేపల్లి పట్టణంలో మరియు రూరల్ గ్రామాల్లో నియోజకవర్గ పరిధిలో ఆయాపేటలో సిపిఎం కార్యకర్తలు స్థానికుల చేత అర్జీలు రాయించి వారికి అందజేసింది. అక్టోబర్ 17వ తేదీ అర్జీలు తీసుకొని మంగళగిరిలోని ఎంటిఎంసి కార్యాలయం తరలి రమ్మని పిలుపునిచ్చింది. సిపిఎం పిలుపునందుకొని ఎవరికి వారు స్వచ్ఛందంగా తమ తమ సొంత డబ్బులు ఆటో చార్జీలు చెల్లించి వేలాదిగా తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు పట్టణాల్లో ఇల్లు లేని పేదలకు 2 సెంట్లు ఇంటి స్థలం, గ్రామా ల్లో3సెంట్లు ఇంటి స్థలం ఇస్తానని వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన హామీ నెరవేరక పోవడంతో, మంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చమని మాత్రమే సిపిఎం డిమాండ్ చేసింది. ఎక్కడికి అక్కడ ప్రజలకు కూడా అదే మాట చెప్పింది. ఇంటి స్థలం ఇవ్వవలసిన బాధ్యత మంత్రిగా నారా లోకేష్ పై ఉంది కాబట్టి, ప్రజలు కూడా ఆ రీతిన స్పందించారు. టిడిపి సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు సిపిఎం ఎక్కడ అర్జీలు సచివాలయ పరిధిలో తీసుకుంటున్నారని చెప్పలేదు. వారు అనుకున్నట్లు పేదలు ఆందోళన చెందటం లేదు. మంత్రి హామీమేర కు 2 సెంట్లు ఇంటి స్థలం కోసం వాగ్దానం అమలు చేయకపోతే పోరాటాలకు సిద్ధం అంటున్నారని నాయకులు తెలిపారు.

రేపు సిపిఎం నాయకులు అమరారెడ్డి 44 వర్ధంతి సభ

ప్రజాశక్తి- తాడేపల్లి

సిపిఎం మంగళగిరి పాత తాలూకా నాయకులు, తాడేపల్లి మాజీ సర్పంచ్ మేక అమరా రెడ్డి 44 వర్ధంతి సభ ఈనెల 20వ తేదీ సోమవారం తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్లో నిర్వహిస్తున్నట్లు పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంపు సుంకాలు - భారత్ పై ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో సాంఘిక దురా చారాలకు వ్యతిరేకంగా అమరా రెడ్డి ఎనలేని కృషి చేశారని చెప్పారు. పంచాయతీ సర్పంచిగా ఆయన పని చేసిన కాలంలోనే పంచాయతీకి సొంత భవనం నిర్మాణంతోపాటు, మంచినీళ్ల ప్రజల ముంగిటికీ తేవడానికి శక్తివంచన లేకుండా పనిచేశారని వివరించారు. తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో కార్మిక వర్గానికి, రైతాంగానికి అండగా నిలవడంతో పాటు వివక్షను ఎదిరించడం లో ముందు పిటేనా నిలిచారని చెప్పారు. సిపిఎం నాయకునిగా చేస్తున్న కృషిని ఓర్వలేని పెత్తందారులు, అసాంఘిక శక్తులు కలిసి హత్య చేశారని తెలిపారు. ఆయన ఆశయం సాధించేందుకు ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యకర్తలు ప్రతిన తీసుకుంటారని ఈ సందర్భంగా వెల్లడించారు.

మా పొట్ట కొట్టొద్దు

అధికారులకు చిరువ్యాపారుల వినతి

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు గ్రామ పంచాయతి పరిధిలోని బాపట్ల రోడ్డులో బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఆర్ అండ్ బి రోడ్డు పక్కన తోపుడు బండ్ల మీద చిరు వర్తకులు పండ్ల వ్యాపారము చేయుచున్నారు. దీని వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుచున్నదని పోలీసు వారికి మరియు గ్రామ పంచాయతి వారికి ఫిర్యాదులు అందాయని, ఈ నోటీసు అందిన 15 రోజుల లోపు మీ ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలని శుక్రవారం తోపుడు బండ్ల వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శని వారం తోపుడు బండ్ల వ్యాపారులు పెదనందిపాడు డిప్యూటీ తహసిల్దార్ షేక్ కరిముల్లా ను, ఇంచార్జ్ ఎంపీడీవో స్వామి రెడ్డిని కలిసి ఆ ప్రదేశం ఖాళీ చేయలేమని, మా పొట్ట కొట్ట వద్దని, వ్యాపారమే మా జీవన ఆధారం అని తెలిపి, వినతిపత్రం అందజేశారు.

డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న చిరు వ్యాపారులు

వాలీబాల జిల్లా జట్టులో సి.కె. విద్యార్థి మహేంద్రకు చోటు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి సి.కె. జూనియర్ కళాశాలకు గౌరవం తేవడంలో విద్యార్థి కట్టెపోగు మహేంద్ర మరోసారి తన ప్రతిభను చాటినట్లు ప్రిన్సిపాల్ ఏ రత్నబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్ చదువుచున్న మహేంద్ర ఈనెల 14న కొలనుకొండ అమరావతి వాలీబాల్ అకాడమీలో జరిగిన జిల్లాస్థాయి అండర్19 బీచ్ వాలీబాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబర్చి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలు బాపట్లలో జరగనున్న నేపథ్యంలో, మహేంద్ర అక్కడ గుంటూరు తరపున పోటీపడనున్నాడు. ఈ విజయంపై సి.కె. జూనియర్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గంజి చిరంజీవి, ప్రెసిడెంట్ శోచింతక్రింది కనకయ్య, ప్రిన్సిపాల్ అత్తోట రత్నబాబు, ఫిజికల్ డైరెక్టర్ టి. రవి, అధ్యాపకులు, తోటి విద్యార్థులు మహేంద్రను అభినందించారు.

319వ రోజుకు కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి : తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 319 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో సి హెచ్. పిచ్చయ్య, కొర్రపాటి ఆదినారాయణ, దామవరపు నాగేశ్వరావు, ముసలా సాంబశివరావు, వి వెంకటేశ్వరావు కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కేస్టీవెన్, వై సాంబశివరావు, పోతంశెట్టి హనుమంతరావు, షైక్ సుభాని, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, గురవయ్య, శివకుమారి, రమాదేవి, శరమ్మా, ఈమంబీ, దుర్గాభవాని, ఏడుకొండలు, కాసమ్మ, నాగమల్లీశ్వరి, రిబ్కా, తదితరులు పాల్గొన్నారు.

నేడు తులసి గ్రూప్స్ స్కాలర్‌షిప్‌లు

ప్రజాశక్తి-గుంటూరు : కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ -గుంటూరు, రోపా - కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 163 మంది పేద విద్యార్థులకు రూ.7.45 లక్షలు ఉపకార వేతనాలు పంపిణీ చేయనున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్‌చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రూ.3.75 లక్షలు తులసి సీడ్స్ కష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా పేద విద్యా ర్థులకు అందిస్తున్నామన్నారు. కర్నూలులోని జిల్లా పరిషత్ మెయిన్ హాల్లో నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభమౌతుందని, ముఖ్యఅతిథిగా తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యి వితరణ చేస్తారని తెలిపారు.

8, 9 తేదీల్లో బాల కళాప్రభ ఉత్సవాలు, పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

బాలనంద కేంద్రం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు రుద్ర కళాక్షేత్రం సహకారంతో నవంబర్ 8, 9 తేదీల్లో బాల కళాప్రభ -2025 పేరుతో రాష్ట్రస్థాయి సాంస్కతిక ఉత్సవాలు, పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలానంద కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మన్నవ రాధాకష్ణమూర్తి, నడింపల్లి వెంకట గురుదత్ తెలిపారు. స్థానిక బ్రాడీపేట రెండో లైను లోటస్ ఆద్య పాఠశాలలో కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. రుద్ర కళాక్షేత్రం నిర్వాహకులు మాచిరాజు రాజేష్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ఔత్సాహిక కూచిపూడి నత్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు నత్య ప్రభ (సోలో), నత్యమణి (గ్రూపు) పేరుతో పోటీలో నిర్వహిస్తూ అవార్డులు ప్రధానం చేస్తున్నామన్నారు. కళా పోటీలలో శాస్త్రీయ, జానపద నత్యాలు, తెలుగుపద్యం, సంస్కత శ్లోకం, తెలుగులో మాట్లాడదాం చిత్రలేఖనం, రంగుల వేద్దాం రండి, శాస్త్రీయ గాత్రసంగీతం, లలిత గీతాలు, వాద్యసంగీతం పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి దశనూ జూనియర్, సీనియర్ రంగాలలో పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి అంశానికి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు ఫోన్‌నెంబర్ 9182685890, 8919981839, 9030088020, 7382153390లకు సంప్రదించాలని కోరారు. పాఠశాల ఎకడమిక్ డైరెక్టర్ వై.ఉమాదేవి, పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పెదనందిపాడు

విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వ తేదీ వరకు జరగనున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18 వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ పిలుపునిచ్చారు. శనివారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల విస్తృత సమావేశం రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రమణ మాట్లాడుతూ ఐక్య పోరాటం నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటాల్లో సిఐటియు అగ్రభాగాన ఉందని తెలిపారు. 1991 నుంచి కేంద్రంలోని ప్రభుత్వాలు సరళీకరణ విధానాలు అమలు చేస్తున్నాయని, 11 సంవత్సరాల నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ల పరం చేసేందుకు మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చారని తెలిపారు. కౌలు రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారు అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులు తగ్గించారన్నారు. యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే మహత్తర కర్తవ్యాలను ఆల్ ఇండియా మహాసభ చర్చిస్తుందని తెలిపారు. ఈ మహాసభలు జయప్రదం చేయడానికి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చాలని, నిర్వహణకు సంబంధించి సహాయ సహకారాలు ప్రజల వద్ద నుంచి కోరాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిఐటియు మహాసభల జయప్రదం, ప్రచార నిర్వహణకు 11 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. సిఐటియు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు వేతనాన్ని అమలు చేయాలని కోరారు. పని ప్రదేశంలో వేధింపులు ఆపాలని కోరారు. అధిక పని భారాన్ని తగ్గించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు కల్పించాలని, కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, షేక్ షమీ, పి సరళా దేవి, రాణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జి రమణ

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎంజీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు అండర్ 19 క్యాటగిరిలో ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రాజమహేంద్రవరంలోని ఎస్.కె.వి.టి హైస్కూల్ గ్రౌండ్ నందు బాక్సింగ్ పో టీలు నిర్వహించటం జరిగిందని ఈ పోటీలలో ఏఎంజీ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న ఎం. అరవింద్ 64 - 69 కేజీల విభాగంలో మంచి క్రీడాప్రతిభను కనపరిచి రాష్ట్రస్థాయిలో రజిత పథకం సాధించటం జ రి గిందని హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు కె.కఅపాదానం శనివారం ఒకప్రకటనలో తెలిపారు. అలాగే ఎం. మారుతి 52 - 56 కేజీల విభాగంలో, పి.పూర్ణచంద్రిక 81 ప్లస్ విభాగంలో కాంస్య పథకాలు సాధించటం జరిగిందన్నారు. ఈ విద్యార్థులను ఏఎంజీ ప్రాంగణంలో జరిగిన అభినందన సభలో ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి, ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహ రావు, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ , పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులు ఖాదర్ మస్తాన్ మరియు కార్యదర్శి స్వర్ణ రాజు, చిలకలూరిపేట వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు ఖాసిం బుడే, కార్యదర్శి మధు, ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు మరియు రాజేష్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండల పరిధిలో పోతావరం లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే.జీ.బీ.వీ) నందు శనివారం నాడు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జి.సి.డి.ఓ రేవతి, మానసిక ఆరోగ్య నిపుణుడు ఫినెంద్ర కుమార్‌లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో విద్యార్థులతో మాట్లా డిన జి.సి.డి.ఓ రేవతి బాలికల మానసిక ఆరోగ్యం ప్రాధాన్య తను వివరించి,మానసిక సమస్యల వల్ల కలిగే ప్రభావా లు,వాటిని ఎలా ఎదుర్కోవాలో వివరించా రు.రాబోయే పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ధైర్యంగా, దృష్టి కేంద్రీకరించి, సమయపాలనతో సిద్ధం కావాలని సూచించా రు.మానసిక కౌన్సిలర్ ఫినెంద్ర కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను జయించి మానసికంగా ధఅడంగా ఎదగాలని సూచించారు. వ్యక్తిగతం గా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కే.జీ.బీ.వీ. ప్రిన్సిపల్ అర్టిఫున్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గురజాలలో స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి - గురజాల

గురజాల మున్సిపాలిటీ పరిధిలోని జంగమహేశ్వర పురం హైస్కూల్లో ఈరోజు మూడో శనివారం కావున స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా స్కూల్ హెచ్ఎం రఘురాం గారు మరియు స్కూలు మేనేజ్మెంట్ చేర్మెన్ శ్రావణ సంధ్యారాణి మొక్కలు నాటి స్వచ్ఛంద గురించి పిల్లలకు వివరించడం జరిగింది దీనిలో గ్రామ పెద్దలు నాశ రెడ్డి గారు మరియు సుబ్బారెడ్డి గారుపాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలి

ప్రజాశక్తి - మాచర్ల

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్ సాహెబ్ సూచించారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగం గా శనివారం స్థానిక యాదవుల బజారులో పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గీతమ్స్‌లో ముందస్తు దీపావళి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్నటువంటి గీతమ్స్ హైస్కూల్లో దీపావళి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి పాల్గొన్నారు.

నేతన్నలు ఆర్థికంగా వృద్ధి చెందాలి : ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను నేతపనివారు సద్వినియోగం చేసు కోవాలని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల జీవితాల్లో వెలుగులు నిం పాలన్న సదాశయంతో ప్రోత్సాహకా లు అందిస్తున్నాయనే వాస్తవాన్ని చేనేత కార్మికులు గ్రహించాలని శాస నసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కుల్ని అందిం చారు. నేత పనిలో ప్రభుత్వ సాయం తో శిక్షణ పొంది, చేనేత ఉత్పత్తులు తయారుచేస్తున్న 37 మందికి ఒక్కొ క్కరికీ రూ.60వేల విలువైన చెక్కుల్ని కూటమి నాయకులతో కలిసి కా ర్మికులకు అందచేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహకాలతో సొంతగా యూనిట్లు ఏర్పాటుచేసి, నేత పని లో రాణించాలని, తమ నైపుణ్యంతో రాష్ట్రం గర్వించేస్థాయిలో చిలకలూ రిపేట

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చేనేతకు గుర్తింపు తీసుకురా వాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. ప్రభుత్వ రాయితీలు దుర్వినియోగం చేస్తే దాని ప్రభావం అందరిపై పడుతుందనే నిజాన్ని నేతకార్మికులు గ్రహించాలన్నారు. నేతపనిలో సాంకేతిక పరిజ్ఞానం మేళవించాలని, అప్పుడే పని సులభమై ఉత్పత్తి అధికమవుతుందన్నారు. ఉత్తమ పనితీరుతో మంచి ఫలితాలు సాధిస్తే బ్యాంకులు కూడా నేత కార్మికులకు విరివిగా రుణాలిస్తాయని, అప్పుడు ప్రభు త్వాల సాయం లేకుండానే వారు రాణించవచ్చన్నారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదా శివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షు లు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, ఇనగంటి జగదీష్ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వ రరావు, రంజిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, సామమూర్తి, అధికారులు ఎడి సాయి ప్రసాద్, డివో ఉమ మహేశ్వరరావు, మున్సి పల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయ కులు, కూటమి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక చిలకలూరిపేట రోడ్డులోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాలకు కొత్తగా వచ్చిన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థులలో స్నేహపూర్వక బంధాలు మెరుగు పడుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు వికాసం కూడా తప్పనిసరి అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అంది పుచ్చుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఒత్తిడి లేని విద్యా బోధనకు కఅష్ణవేణి డిగ్రీ కళాశాల చిరునామా అన్నారు. అనంతరం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

చేసిన డిగ్రీ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను, క్రీడలలో పథకాలు సాదించినఅభినందించి బహుమతులు అందజేశారు. వేడుకలలో పాడుతా తియ్యగా బఅందం పాల్గని సందడి చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కఅతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ కె.వీర రాఘవులు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలు, సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

మాచర్ల పట్టణ శివారు మండాది రోడ్డులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం రోటరీ క్లబ్ మాచర్ల వారిచే "ఆరోగ్య సమస్యలు వాటి సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు" అనే అంశంపై రోటరీ జిల్లా 3150 డైరెక్టర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య అధ్యక్షతన ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గోల్డ్ దివాకర్, మున్సిపల్ చైర్మన్ షేక్ వదార్ సాహెబ్, మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబులు ప్రత్యేక అతిధులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వీరు ప్రసంగిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, అందరూ కూడా బాగా చదువుకొని, ఆనందకరమైనటువంటి జీవితాన్ని, ఉజ్వలమైన భవిష్యత్తుని పొందాలని, ఉన్నత స్థితికి చేరుకోవడానికి మంచి మార్గాలను పాఠశాల స్థాయి నుండే పొందాలని అభిలాషించారు. పాఠశాలకు కావలసిన అనేక మౌలిక వసతులను సమకూరుస్తూ, పాఠశాల అభ్యున్నతికి సహకరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారికి కళాశాల ప్రిన్సిపల్ కవిత అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరమును ఆప్తమాలజీ నిపుణురాలు డాక్టర్ లావణ్య, గైనిక్ నిపుణురాలు ఎం.మరియా సాగర్ రాణి, ఇఎన్‌టి నిపుణురాలు ఎం. రేవతి, జనరల్ ఫిజీషియన్ మంద వంశీ, చిన్నపిల్లల డాక్టర్ మూడవత్ దశరథ్ చౌహన్, దంత వైద్యులు కొండవీటి లలిత్ కిరణ్, ప్రత్యేక విభాగాల అధిపతి డాక్టర్ కొండవీటి రామకోటయ్య లచే విద్యార్థులందరికీ వైద్య పరీక్ష నిర్వహించి సుమారు రూ.40వేలు విలువైనటువంటి మందులను అందించడం జరిగింది. స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ కు చెందిన ఎఎన్ఎం లచే విద్యార్థులకు రక్త పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. ఇటువంటి మరెన్నో సేవాకార్యక్రమాలు విద్యార్థులకు అందించాలని, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగించేందుక కృషి చేయాలని ప్రన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్, సెక్రెటరీ ఆలేటి కోటేశ్వరరావు, సీనియర్ రొటీరియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతినెలా 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల మంది ఉద్యోగులు

పాల్గొంటున్నారని, ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళి, తహశీల్దార్ మధు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణను శుభ్రం చేస్తున్న పల్నాడు జిల్లా పోలీస్ సిబ్బంది

పోలీసులు శ్రమదానం

ప్రజాశక్తి - నరసరావుపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాలతో ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లలో పోలీసు అధికారులు సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిచారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లోపల, ఆవరణలలో, పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

నూతన రోడ్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్,విజయపురిసౌత్ లోని ఎయిర్ స్ట్రిప్,సాగర్ కుడి కాలువ బయ్యారం వద్ద రూ.1.49 కోట్లతో నిర్మించిన నూతన బి టి రోడ్లను జలవనరుల శాఖ ఎస్ఈ కఅష్ణమోహన్ శనివారం పరిశీలించారు.అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాలనీ కి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషితో రూ.5 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు.5 కోట్ల నిధులను సాగర్ క్యాంపు మత్యకారుల రహదారి,మెయిన్ కెనాల్,ఎయిర్ స్ట్రిప్,సాగర్ కుడి కాలువ బయ్యారం రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ ఈ ఈ రమేష్, డిఈలు స్వరూప రాణి, మురళీధర్, జేఈ హిమబిందు,వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాటశాలకు పూర్వవైభవాన్ని తీసుకురావాలని విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బల్లా వెంకటేశ్వర్లు చౌదరి అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నియామక బాధ్యతలు స్వీకరించిన 10 మంది ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.బల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో ఈ పాటశాలలో ఒక్క ప్రభుత్వ టీచర్ ను కూడా నియమించలేదన్నారు.జగన్మోహన్ రెడ్డి ఉపాద్యాయులను వైన్స్‌ల దగ్గర పనిచేయించి అవమానించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాటశాల హెచ్ ఎం డి.జ్యోతి,స్కూల్ కమిటీ చైర్మన్ పాత్లావత్ రామ్ చంద్ నాయక్,ఉపాధ్యాయులు కోటేశ్వరరావు,ఉమా మహేశ్వరి,రమేష్ బాబు,టీడీపీ నేతలు ఆడెపు కోటయ్య,మస్తాన్,ఘంటా ధనుంజయ రావు,షాహిర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

వాయు కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు క్లీన్ హెయిర్ నినాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించినట్లు మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం పట్టణంలో నిర్వహిస్తున్న సంగతి విధితమే. కార్యక్రమంలో భాగంగా శనివారం 'క్లీన్ ఎయిర్' నినాదంతో చేపట్టిన ర్యాలీని మున్సిపల్ ఛైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని చెప్పారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జె.రామ అప్పల నాయుడు, రోటరీ క్లబ్ మెంబర్ ఇ.పూర్ణచంద్ర రావు, ఎంహెచ్ఓ యం.ఏసుబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ అనిల్ కుమార్, మెప్మా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మానికి వంగవీటి శిల్పం తరలింపు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

కాటూరి శిల్పశాలలో రూపుదిద్దుకున్న వంగవీటి మోహనరంగ కాంస్య విగ్రహాన్ని ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా శనివారం స్థానిక వహాబ్ చౌక్ సూర్య శిల్పశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు వివరాలు వెల్లడించారు. గతంలో అదేప్రాంతంలో ప్రతిష్టించిన స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ భారీ కాంస్య విగ్రహాలకు ప్రజాదరణ లభిస్తుందన్నారు.

పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్న డే కార్యక్రమంలో భాగంగా శనివారం మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరిలో గల కళావేదికలో పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆలిం భాష మాట్లాడుతూ మంగళగిరి క్లీన్ గా ఉంచడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎ.భూలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సందర్శకుల పట్ల గౌరవంగా మెలగాలి

ప్రజాశక్తి - పెదకాకాని

దేవస్థానానికి వచ్చే సందర్శకుల పట్ల ప్రతి ఒక్క అర్చక స్వాములు కార్యలయ సిబ్బంది గౌరవంగా మెలగాలని పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థాన ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ శనివారం దేవస్థాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో రానున్న కార్తీక మాస ఏర్పాట్లపై ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా క్యూలైన్లు, మంచి నీటి సౌకర్యాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ అర్చక స్వాములు, సిబ్బంది గౌరవంగా వ్యవహరించి ఆలయ ఖ్యాతిని పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

దీపావళి టపాసులు కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష విజ్ఞప్తి చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా బాణాసంచా వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, జాగ్రత్తల గురించి ఆమె శనివారం వివరించారు. దీపావళికి దీపాలు వెలిగించుకోవడం తోపాటు క్రాకర్స్ కాల్చడం ఆనవాయితీ అని, జాగ్రత్తలు పాటించకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. దీపావళి టపాసులు కాల్చే సమయంలో ప్రమాదవశాత్తు శరీరం కాలితే ఐస్ పెట్టడం, పసుపు రాయడం వంటివి చేయరాదని సూచించారు.

చిన్నారి తండ్రి యాసిన్ కు చెక్కును అందజేస్తున్న స్కూల్ డైరెక్టర్ కెవి ఫ్రాన్సిస్, పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఎస్ఎంఎ వ్యాధి బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి

ఎస్ఎంఎ వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి తల్లిదండ్రులకు స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో నాలుగు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మూడున్నర లక్షల రూపాయలు వసూలు చేయగా, స్కూల్ యాజమాన్యం 50 వేల రూపాయలు కలిపి నాలుగు లక్షల రూపాయల చెక్కును షేక్ యాసిన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కెవి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయురాలు దసరా సెలవులు సందర్భంగా విరాళాలు వసూలు చేసి నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసరావుపేట పనసతోటకు చెందిన షేక్ యాసిన్ షేక్ సిరిల్ దంపతుల కుమారుడు సుహమ్మద్ జ్యాయన్ ఎస్ఎంఏ (స్పైనల్ మసిలేటర్ ఆట్రోఫీ) సమస్యతో బాధపడుతున్నాడు. పదివేల మందిలో ఒక్కడి వచ్చే ఎస్ఎంఏ వ్యాధితో ఆరు నెలల చిన్నారి అస్వస్థతకు గురయ్యాడు. హైదరాబాద్లో ఉద్యోగం చేసుకుంటున్న షేక్ యాసిన్ కుమారున్ని తొలుత బిందు స్కూరో కిర్లో చూపించాడు. ఇది సాధారణ సమస్య కాదని గుర్తించిన వైద్యులు జెనిటిక్ పరీక్షకు పంపించగా అందులో పాజిటివ్ వచ్చింది. సెకండ్ ఒపీనియన్ కోసం సికిం ద్రాబాద్ రెయిన్బో ఆస్పత్రికి వెళ్లగా అక్కడ కూడా పాజిటివ్ వచ్చిందని యాసిన్ తెలి పారు. ఈ వ్యాధి చికిత్సకు అవసరమైన ఇంజెక్షన్ అమెరికా నుంచి తెప్పించాలని దాని ఖరీదు రూ.16 కోట్లని వైద్యులు చెప్పారని యాసిన్ వాపోయారు. మానవ త్వంతో స్పందించి దాతలు 9177834384 చిన్నారి జ్యాయన్ షేక్ యాసిన్, స్పందించి తమ కుమారుడ్ని కాపాడాలని సిరిల్ దంపతులు నంబరుకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షబానా ఫ్రాన్సిస్, వైస్ ప్రిన్సిపాల్ రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం

ఆసుపత్రిని పరిశీలిస్తున్న ఎంపీపీ , అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించటానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఎంపీపీ షేక్ జబీన్ తెలిపారు. మండలంలోని ఈమని గ్రామంలో పిహెచ్‌సిని శనివారం ఆమె మండల స్థాయి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసు పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడానికి మంగళగిరి ఎమ్మెల్యే మరియు ఐటి విద్యాశాఖ మంత్రి అయిన నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి అదనపు సౌకర్యాలు కల్పిస్తామన్నారు .ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడిన అనంతరం సహజ కాన్పులు చేస్తున్నారా లేదా శస్త్ర చికిత్సలు చేస్తున్నారా అని ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ రహీమున్నీసాను అడిగే తెలుసు ఉన్నారు. సహజ కాన్పులు చేస్తున్నామని శస్త్ర చికిత్స అవసరమైతే తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు ఈఓపీఆర్డీ, జవహర్‌లాల్ నెహ్రూ గ్రామ కార్యదర్శి ఎ.రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. దుగ్గిరాల గ్రామంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్ బాణావత్ వెంకటేశ్వర నాయక్ వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్ గ్రామ కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లక్షపతి దీదీ పథకాన్ని వినియోగించుకోండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మహిళలకు ఉపాధి కల్పన మరియు పేదరికం లేని సమాజ నిర్మాణానికి ప్రభుత్వం లక్ష పతి దిది పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకాన్ని ఉపయోగించుకొని మహిళలు పేదరికం జయించాలని వెలుగు డిఆర్డిఏ పిడి టివి విజయలక్ష్మి అన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగనున్న డ్వాక్రా గ్రూపుల రివ్యూ మీటింగ్ లో భాగంగా శనివారం మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబాలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి స్థిరమైన జీవనోపాధి పొందటానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డ్వాక్రా మహిళలు చిన్నచిన్న పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సలహా నిచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాల సహకారాన్ని అందిస్తుంది ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలు అందిపుచ్చుకోవాలన్నారు. రుణాలు నుండి మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ యంత్రాంగం సలహాలు సూచనలు ఇస్తు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిడిపిడి కిరణ్ కుమార్, డిపిఎం లక్ష్మీ హుడ్, అశోక్ కుమార్, డిఎం ఎంఐబి శివప్రసాద్ రెడ్డి, ఏజీఎం శ్రీనిధి, హర్షవర్ధన్ జేడియం జాబ్స్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన బోధనపై ఎన్ఆర్ఐలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని విసదల అడ్డ రోడ్డు వద్ద ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అధునాతన బోధన విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఆలపాటి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్న బోధన సిబ్బందికి, అధినాతన బోధనా విధాన ప్రాముఖ్యత వివరించారు. రోజు రోజుకి మారుతున్న ఆధునిక సాంకేతిక విజ్ఞాన పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని విద్యార్థుల్లో ఉన్న జ్ఞానాన్ని పెంపొందించాలి అని అన్నారు. విద్యార్థు లకు వారి సబ్జెక్ట్స్‌పై అవగాహన కల్పించి, దానిని అభ్యసించడం వలన విద్యార్థులకు, సమాజానికి ఏ విధంగా ప్రయోజనం కలుగుతుందో అనే అంశాలను వివరించారు. విద్యార్థుల అభ్యసిస్తున్న విద్యను ప్రయోగాత్మకంగా ఎలా ఉపయోగిస్తారో ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందో విద్యార్థుల్లో మొదట అవగాహన కల్పిస్తే వారి యొక్క ఆలోచన విధానం, నేర్చుకోవాలని తృష్ణ పెరుగుతుందని అన్నారు. నేర్చుకునే విద్య బోధన విధానంపై విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఆ విధంగా ప్రతి అధ్యాపకులు ప్రయత్నించాలని తెలియజేశారు. అలాగే సులభమైన బోధన పద్ధతులను అధ్యాపకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శరత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్, బోధన, బోధ నేతర సిబ్బంది వివిధ శాఖాధిపతులు ఏవో బి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

జోసిల్ కంపెనీలో స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోగిపర్రు జోసిల్ కంపెనీలో శనివారం ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం జరిగింది. కంపెనీ సెక్రెటరీ కోట రఘురాం మాట్లాడుతూ మానవ జీవితానికి పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చేపట్టాలని చెప్పారు. మరో అడ్వైజర్ యడ్లపాటి భాను ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి ఆరోగ్యం కోసం జాగ్రత్తలు కలిగి ఉండాలన్నారు. జోసిల్ కంపెనీలో ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని. నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కంపెనీ సిబ్బంది, కార్మికులు ర్యాలీ చేశారు. కంపెనీ అడ్వైజ రామినేని బెనర్జీ బాబు, వివిధ విభాగాల ఇంజినీర్లు, ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ హాజరై శ్రమదానం చేశారు. మొక్కలను నాటారు. దుకాణాలు సందర్శించి ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ఫాబ్రిక్, పేపర్, వుడ్‌తో తయారుచేసిన సంచులను వాడాలని విజ్ఞప్తి చేశారు. ఎం.చిన్న నరసింహారావు, సర్పంచ్ మేడా బాబు, పిఎసిఎస్ ఛైర్ పర్సన్ కె.రామకోటేశ్వరరావు, కూరపాటి. మాబు, జిలాని, కె.అప్పారావు పాల్గొన్నారు.

అంగలకుదురులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం అంగలకుదురు మందుల షాపులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జె వినోద్ శనివారం తనిఖీలు నిర్వహించారు. మత్తు టాబ్లెట్లు వినియోగిస్తూ గ్రామంలో కొందరు యువకులు వింత వింతగా ప్రవర్తిస్తున్నారని, షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం రాత్రి కొందరు స్థానికులు చేసిన ఆందోళన మేరకు తనిఖీలు జరిగాయి. నిర్వాహకుల లైసెన్స్, వైద్యుల సిఫారసు లేకుండా మందుల విక్రయం, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన డ్రగ్ ఇన్స్పెక్టర్ నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని, వారి ఆదేశాల మేరకు నిర్వాహకులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న బాలలు

బాలలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

బాలలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సిస్టర్ విద్యా అన్నారు. మండలంలోని మందడం ఎంపిపి స్కూల్ లో శనివారం గుడ్ షెపర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో బాలల పార్లమెంట్ నిర్వహించారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందింప చేసేందుకు బాలల పార్లమెంట్ లాంటి కార్యక్రమాలు దోహత పడతాయని సిస్టర్ విద్యా చెప్పారు. పార్లమెంట్ బాధ్యతలు, విధుల గురించి వివరించారు. బాలల పార్లమెంట్ కు ఎన్నికైన మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కో ఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికలపై జరిగే లైంగిక వేధింపుల నుండి రక్షించబడటానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత హెల్ప్ లైన్ నంబర్స్ 1098,100,112 ల గురించి వివరించారు. నాగమణి, నీరజ, బాల బాలికలు, గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది పి.అనిల్ కుమార్, ఎన్.నాగమణి, జె.ఇజ్రాయెల్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలను పరిష్కారిస్తాం : సిఎం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబరు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో పలువురు శనివారం మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబును కలిశారు. తెలుగుయువత అధ్యక్షుడిగా పని చేస్తూ న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో సభ్యులుగా ప్రాక్టిస్ చేసేందుకు రావడంపై ఆయన సాయికృష్ణను అభినందించారు. హై కోర్టు అడ్వొకేట్ గా గుర్తిస్తూ బార్ కౌన్సిల్ ప్రధానం చేయబడిన ధ్రువపత్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదగా సాయికృష్ణ అందుకున్నారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని, జూనియర్ న్యాయ వాదులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.


సిఎంను కలిసిన రావిపాటి సాయికృష్ణ

మాట్లాడుతున్న రవిచంద్ర

ఆర్‌విఆర్‌లో ప్రీ-ఇంజినీర్డ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌పై సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు

నిర్మాణ రంగంలో ప్రీ-ఇంజినీర్డ్ బిల్డింగ్ సాంకేతికత ఒక విప్లవాత్మక మార్పును తెచ్చిందని యాక్సిస్ ఈ-టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్, స్ట్రక్చరల్ ఇంజినీర్ రవిచంద్ర దాసరి అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాలలో 'హర్నెస్సింగ్ ఇన్నోవేషన్ అండ్ ఛాలెంజ్ ఇన్ ప్రీ-ఇంజినీర్డ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్' అనే అంశంపై జరిగిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు ప్రీ-ఇంజినీర్డ్ బిల్డింగ్ టెక్నాలజీ ప్రాధాన్యం, ఆధునిక నిర్మాణ రంగంలో దీని వద్ధి అవకాశాలు, ఎదుర్కొంటున్న సవాళ్లపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఇబి నిర్మాణ పద్ధతిలో భవన భాగాలు డిజైన్‌కు అనుగుణంగా ఫ్యాక్టరీలో తయారు చేయబడి, నిర్మాణ స్థలంలో కేవలం అసెంబుల్ చేయబడతాయని, దీనివలన నిర్మాణ సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా, తక్కువ వ్యయంతో వేగవంతమైన, సుస్థిరమైన నిర్మాణం సాధ్యమవుతోందని తెలిపారు. శక్తివంతమైన నిర్మాణాల దిశగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు సజనాత్మక ఆలోచనలు చేయాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని సూచించారు. సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా విస్తత అవకాశాలు ఉన్నాయని, నూతన సాంకేతికతలలో ప్రావిణ్యం సాధిస్తే గ్లోబల్ స్థాయిలో ప్రగతి సాధించవచ్చని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, డాక్టర్ ఏ.ఎస్.ప్రసాద్, డాక్టర్ కృష్ణసాయి అధ్యాపకులు పాల్గొన్నారు

కెఎల్‌పి స్కూల్లో ముందస్తు దీపావళి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో శనివారం ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. పాఠశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ బి.శైలజ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ దీపావళి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో ...

ప్రజాశక్తి-గుంటూరు

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ టి.సంధ్య అధ్యక్షత వహించారు. విద్యార్థినులు దీపావళి ప్రాముఖ్యతను నృత్యరూపంలో వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు దీపావళి టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థినులు టపాసులు కాల్చారు.

సమీకరణకు రాజధాని రైతుల సుముఖత!

వీక్షణం

రాజధాని గ్రామాల్లో ఇప్పటి వరకు భూ సమీకరణ ద్వారా భూములు ఇవ్వని రైతుల్లో కొంత మంది తిరిగి తమ మనస్సు మార్చుకుంటున్నారు. భూ సమీకరణ ద్వారా భూములు సిఆర్‌డిఏకు ఇచ్చేందుకు అంగీకారం చెబుతున్నారు. గత వారం రోజులుగా ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. దీంతో అసంపూర్తిగా మిగిలిపోయిన పలు ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలకు మార్గం సుగమం అవుతోంది. ప్రధానంగా చెన్నై- కోల్‌కొత్తా జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ రాజధాని నుంచి రాకపోకలను సునాయసం చేసేందుకు రూపొందించిన ఆరు లైన్ల సీడ్ యాక్సిస్ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వానికి అవకాశం ఏర్పడింది. ఉండవల్లి నుంచి జాతీయ రహదారి వరకు సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉంది. 2019 కి ముందు భూములు ఇచ్చేందుకు నిరాకరించిన రైతులు కొంత మంది కోర్టుకు వెళ్లారు. అయితే వీరు తిరిగి భూములు సిఆర్‌డిఏకు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. దాదాపు 30 ఎకరాలకు చెందిన 34 మంది రైతులు భూములు ఇస్తే ఈ సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది. ఇప్పటికే 27 మంది రైతులు 14 ఎకరాల భూమిని సిఆర్‌డిఏకు అప్పగించారు. దీంతో మంగళగిరి సుందరయ్యకాలనీ మీదుగా ఎలివేటెడ్ కారిడార్‌ను జాతీయ రహదారితో అనుసంధానం చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. సీడ్ యాక్సిస్ రోడ్డులోని ఈ11,13 రోడ్లను కూడా సమాం తరంగా జాతీయ రహదారి వరకు విస్తరించ డానికి సిఆర్‌డిఏ సన్నాహాలు చేస్తోంది. ఈ పనులతో పాటు కొండవీటి వాగు నిర్వహణ పనులను కూడా త్వరలో పూర్తి చేయనున్నారు. అలాగే 2014-19 మధ్య భూములు ఇవ్వని రైతులు క్రమంగా ప్రభుత్వంతో, సిఆర్‌డిఏ అధికారులతో చర్చలు జరుపుతున్నారు. సమీకరణలో భూములు ఇవ్వని వారి నుంచి సేకరణ ద్వారా తీసుకుంటామని ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఉండవల్లి, పెనుమాక రైతులు తిరిగి సమీకరణ వైపు మొగ్గుచూపారు. దాదాపు 30 మంది రైతులు 40.25 ఎకరాల భూమి అప్పగించేందుకు అంగీకార పత్రాలు ఇచ్చారు. రాజధానిలో భూ సమీకరణలో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్న ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు రైతులు క్రమంగా తమ ధోరణిని మార్చుకుంటున్నారు. గత ఏడాదిన్నర కాలంలో దాదాపు పెనుమాకలో 194.28 ఎకరాలను, ఉండవల్లిలో 56 ఎకరాలను సిఆర్‌డిఏకు అందచేశారని అధికార వర్గాలు తెలిపాయి. మిగతా వారు కూడా సానుకూలంగా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. సమీకరణలో ఇవ్వని వారితో మునిసిపల్ మంత్రి నారాయణ నేరుగా చర్చలు జరుపుతున్నారు. దీంతో కొంత మంది రైతులు సమీకరణకు మొగ్గుచూపుతున్నారు. 29 గ్రామాల పరిధిలో సమీకరణలో ఇవ్వని 3200 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2018 లోనే ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయగా వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈనోటిఫికేషన్‌ను రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన భూసేకరణపై పలు హెచ్చరికలు చేస్తూ వచ్చింది. తాజాగా ఈనెల 10వ తేదీన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో సేకరణకు వెళ్తామని ప్రకటించారు. దీంతో ఎక్కువ మంది రైతులు సమీకరణకు మొగ్గుచూపుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

బిసిల రక్షణ చట్టం వెంటనే తేవాలి

బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు బిసిలకు రక్షణ చట్టం వెంటనే అమలులోకి తీసుకురావాలని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. గుంటూరులో శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలో బిసిలు, దళితులపై దాడులు పెరిగాయన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని రాళ్లపాడులో టిడిపి నాయకులు అధికార మదంతో ముగ్గురిపై దాడి చేశారని ఈ దాడిలో ఒకరు మృతి చెందగా ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో గుంటూరులో చికిత్స పొందుతున్నారని తెలిపారు. రాళ్లపాడులో టిడిపి నాయకులు వాహనంతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ ఘటనలో గాయపడి గుంటూరులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఈ ఘటనలో మతి చెందిన మతుని కుటుంబానికి రెండు లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. రాష్ట్రంలో రాళ్లపాడు లాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు జీవితం అంతా రెండు నాల్కల ధోరణితోనే ఉందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో కూడా బిసిలపై అనేక దాడులు జరిగాయన్నారు. ఆ దాడులను చంద్రబాబు నాయుడు రాజకీయం కోసం వాడుకున్నారని దుయ్యబట్టారు. రేపల్లె నియోజకవర్గంలో అమరనాధ్ గౌడ్ హత్యని, దళిత డాక్టర్ సుధాకర్ హత్యను చంద్రబాబు తన రాజకీయానికి వాడుకోవడం దారుణమన్నారు. చంద్రబాబు పాలనలో అయితే బిసిలు, దళితులతో పాటు అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చిన సామాజికవర్గాలపైనా దాడులు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు నేరాలు అరికట్టకుండా ప్రకటనలకే పరిమితం అవుతున్నారన్నారు. మార్పు కోసం వచ్చానన్న పవన్... సొంత సామాజికవర్గంపై దాడులు జరుగుతుంటే ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు.

గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి రామచంద్రయాదవ్ పరామర్శ

రేపటి గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి-గుంటూరు

దీపావళి పండుగ సెలవుదినం కావటంతో సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించట్లేదని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయప్రయాసలతో రావద్దని సూచించారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్ష దరఖాస్తుకు 25వ తేదీ ఆఖరు

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు డిసెంబర్ 7న జరిగే పరీక్ష దరఖాస్తునకు ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ ఴఴఴ.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ లో అందుబాటులో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 25వ తేదీ వరకూ దరఖాస్తు గడువు పొడిగించారని, తర్వాత పొడిగింపు ఉండదని, ఇదే చివరి అవకాశం అని తెలిపారు. కావున జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి గృహం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ , 7వ తరగతిలో 55 శాతం మార్కులు(ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం) వచ్చి, కుటుంబ సంవత్సర ఆదాయం రూ.3.5 లక్షల లోపు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డులో ఉన్న విధంగానే విద్యార్థి పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని, దరఖాస్తు సమయంలో ఎలాంటి దృవపత్రాలు అవసరం లేదని, పరీక్ష రాసే సమయానికి అన్ని దృవపత్రాలు ఖచ్చితంగా సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్ష రుసుం ఓసి, బిసి విద్యార్థులకు రూ.100లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50లు చెల్లించాలన్నారు. పూర్తి వివరాల కోసం www.bse.ap.gov.in ను సందర్శించాలని, లేదా డిఇఒ కార్యాలయంను సందర్శించాలని డిఇఒ తెలిపారు.

22న బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న మొహియుద్దీన్

స్థానిక పట్టాభిపురంలోని అబుల్ కలాం ఆజాద్ ఉర్దూఘర్ కమ్ షాదీ ఖానాలో ఈనెల 22న బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఎం.కె.ఎస్. మొహియుద్దీన్ తెలియజేశారు.శనివారం నందివెలుగు రోడ్డులోని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షార్ప్ ఇండియాతో కలిసి ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, దాదాపు 40 కంపెనీలు పాల్గొంటాయని, 1500 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, డిప్లొమా హెూల్డర్లు, ఐటిఐ హోల్డర్లు, ఫార్మసీ విద్యార్థులు, 12వ తరగతి, 10వ తరగతి పూర్తి చేసిన వారు కూడా జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. తయారీ, బ్యాంకింగ్, బీమా, ఆరోగ్యం, ఇంజినీరింగ్, ఫార్మా పరిశ్రమలకు చెందిన కంపెనీలు ఈగ్రాండ్ మెగా జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. ఈ జాబ్ మేళాలకు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు మొహమ్మద్ అహ్మద్ షరీఫ్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ హాజరవుతారన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందన్నారు. హాజరయ్యే అభ్యర్థులకు 5 సెట్ల సివి(బయోడేటాతో) రావాలన్నారు.

మణిపాల్ హాస్పిటల్స్ సరికొత్త రికార్డ్

ప్రజాశక్తి - తాడేపల్లి

మణిపాల్ హాస్పిటల్ విజయవాడ మరో మైలురాయిని దాటేసింది. అన్న వాహికలో సమస్య వల్ల, మింగడంలో ఇబ్బంది కలిగించే అకలాసియా కార్డియా అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న రోగుల కోసం, 200 శాతం పర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటమీ (పిఒఇఎం) ప్రొసీజర్లను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ ఘనత మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ కన్సల్టెంట్స్ డాక్టర్ బత్తిని రాజేష్, డాక్టర్ రాజేష్ చంద్ర, డాక్టర్ల బృందానికి దక్కుతుందని వారు తెలిపారు. శనివారం మణిపాల్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇప్పటివరకు ఇంత పెద్ద సంఖ్యలో పిఒఇఎం ప్రొసీజర్లు చేసిన ఏకైక హాస్పిటల్ – మణిపాల్ హాస్పిటల్ విజయవాడ అని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్– అడ్వాన్స్డ్ గ్యాస్ట్రో కార్లో అత్యుత్తమమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ విజయానికి ప్రతీకగా పిఒఇఎం ప్రొసీజర్‌పై, మణిపాల్ హాస్పిటల్ ఒక ప్రత్యేకమైన వర్క్‌షాప్, కాన్ఫరెన్స్ ని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి 15 మంది ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు హాజరయ్యారని చెప్పారు.

అకలాసియా కార్డియా :

ఇది ప్రతి లక్ష మందిలో సుమారు 10 మందికి మాత్రమే వచ్చే అరుదైన వ్యాధి అని తెలిపారు. దీనివల్ల ఆహారం మింగడం కష్టమవుతుంది, ఛాతీలో నొప్పి, తిన్నది తిరిగి పైకి రావడం లాంటి సమస్యలు వస్తాయి అని వివరించారు. చాలామందికి తిన్న ఆహారం గొంతులోనో, ఛాతిలోనో ఆగిపోయినట్లు ఉంది అంటుంటారు. అలాగే దగ్గు, గుండె మంట, తరచుగా ఊపిరి తిత్తుల ఇన్ఫెక్షన్స్ రావడం కూడా లక్షణాలుగా చెప్పొచ్చు. చాలా కేసుల్లో మొదట ఆస్థమా లేదా గ్యాస్ సమస్య కావచ్చని తప్పుగా భావిస్తారని తెలిపారు.డాక్టర్ బత్తిని రాజేష్ మాట్లాడుతూ (అకలాసియా) అంటే అన్న వాహిక నరాలు పాడవడం వల్ల, అన్న వాహిక కండరాలు సరిగ్గా పని చేయకపోవడం జరుగుతుంది అని చెప్పారు.ఇది ఎక్కువగా 30 నుంచి 60 ఏళ్ల మధ్యలో వారికి వచ్చే సమస్య వివరించారు.కానీ మేము 9 ఏళ్ల పిల్లల నుంచి 85 ఏళ్ల వద్దుల వరకు చికిత్స చేశాం చెప్పారు. ఈ సమస్యకి, పిఒఇఎం నిజంగా గేమ్ చేంజర్ అని చెప్పొచ్చు అని పేర్కొన్నారు. చాలా ఖచ్చితత్వంతో, శరీరంపై ఎటువంటి గాయం లేకుండా చికిత్స చేయడం వల్ల, కోలుకోవడం చాలా త్వరగా సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ వ్యాధిని గుర్తించడానికి ఎండోస్కోపీ, బేరియం ఎక్స్ రే, ఈసోఫేజియల్ మ్యానోమెట్రీ వంటివి ఉపయోగిస్తారు. పాత రోజుల్లో బెలూన్ డైలటేషన్ చేసేవారు. కానీ ఇప్పుడు పిఒఇఎం ప్రొసీజరే డాక్టర్లు ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఎందుకంటే ఇది అతి చిన్న గాటుతో చేసే ప్రొసీజర్, కాబట్టి రోగులు ఒకటి రెండు రోజుల్లోనే సాధారణంగా తినడం మొదలు పెడతారు. తిన్నది తిరిగి రావడం, దగ్గు, మింగడంలో ఇబ్బంది అన్నీ దాదాపుగా తగ్గిపోతాయని తెలిపారు. డాక్టర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ 200 పిఒఇఎం ప్రొసీజర్లు పూర్తి చేయడం తమ బృందానికి పెద్ద మైలురాయి అన్నారు. ఈ విజయంతో, గ్యాస్ట్రోఎంటరాలజీ, లివర్ ట్రాన్స్ ప్లాంట్ విభాగం జీర్ణవ్యవస్థ యొక్క సంక్లిష్ట వ్యాధులపై దృష్టి సారించే ప్రత్యేక రంగంగా మారిందని చెప్పారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు, శస్త్ర చికిత్స చేస్తున్న డాక్టర్లు

జాతీయ జెండాపై న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫస్ట్ వార్డ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో " ప్రొవిజన్స్ ఆఫ్ ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 " అనే అంశం మీద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి జాతీయ జెండా ను ఎలా ఉపయోగించాలో ఎలా డిస్మాండల్ చేయాలో న్యాయమూర్తి ఎం మహతి వివరించారు. భారత పౌరులుగా జాతీయ పతాకాన్ని గౌరవించడం మన కర్తవ్యం. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 ప్రకారం, జాతీయ జెండాను గౌరవప్రదంగా దించే మరియు పారవేయడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి అవి చిరిగిన, నలిగిన లేదా పాతబడిన జెండాను బహిరంగ ప్రదేశంలో నిర్లక్ష్యంగా పారవేయకూడదు. సమగ్రత దెబ్బతిన్న జెండాను గౌరవంగా, గోప్యంగా పారవేయాలి. దీనిని కాల్చివేయడం లేదా మట్టిలో పాతిపెట్టడం వంటి మార్గాలను అనుసరించవచ్చు అని న్యాయమూర్తి ఎం మహతి తెలియజేశారు అలాగే జెండాను నిటారుగా ఉంచి, ఆకుపచ్చ మరియు కాషాయ రంగు పట్టీలను మధ్యలోకి మడవాలి, తద్వారా అశోక చక్రం మరియు తెలుపు పట్టీ మాత్రమే కనిపిస్తాయి. తర్వాత, తెలుపు పట్టీతో పాటు అశోక చక్రాన్ని మధ్యలోకి మడవాలి, తద్వారా మొత్తం జెండా త్రిభుజాకారంలో మడిచి ఉంటుంది. మడతపెట్టిన జెండాను ఒక చెక్క పెట్టెలో భద్రంగా ఉంచాలి అని న్యాయమూర్తి ఎం.మహతి తెలియజేశారు. ఆళ్ల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండాను ఎగరవేసే టప్పుడు నేలపై పడ వేయకూడదని నీటిపై తేలియాడ కూడదని, జాతీయ జెండాను దుస్తులకు కుట్టించుకోవద్దని, జాతీయ జెండాను అలంకరణ కోసం ఉపయోగించకూడదని, జాతీయ పథకాన్ని ఏ వస్తువు మీద కప్ప వద్దని, జాతీయ జెండా ఎగురవేసినప్పుడు కాషాయ రంగు పైన ఉండాలని, జాతీయ పతాకం పై ఎలాంటి ప్రకటన రాయకూడదనీ తెలియజేశారు. ఐనాల నాగ పద్మ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలో వివరించారు. అందరూ చట్టాల్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, ట్రెజరర్ వరగాని శివ శంకర బాబు,ఆళ్ల మహేశ్వర్ రెడ్డి, ఐనాల నాగపద్మ, జెడ్ పి హెచ్ గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బి శైలజ కుమారి, కళాశాల సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి మహతి

స్వర్గపురిలో కాటికాపరి హత్య

రక్తపుమడుగులో ఎఫ్రాన్ మృతదేహం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని స్వర్గపురి కాటికాపరిగా పనిచేస్తున్న గాడిపర్తి ఎఫ్రాన్ (31) శుక్రవారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యారు. పట్టణంలోని క్రిష్టియన్‌పాలేనికి చెందిన ఎఫ్రాన్ రెండేళ్లనుండి కాటికాపరిగా పని చేస్తున్నారు. శుక్రవారం రాత్రి స్వర్గపురిలో ఉన్న ఎఫ్రాన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి హత్య చేశారు. హత్య జరిగినపుడు ఎఫ్రాన్ మద్యం మత్తులో ఉన్నాడు. వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందని కొందరంటుండగా పాత కక్షల నేపథ్యమని బంధువులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలిని టుటౌన్ సిఐ హైమారావు పరిశీలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మతుని సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ సిఐ పి.రామకృష్ణ తెలిపారు. నిందితులు కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయన్నారు.

కిట్స్‌లో ముగిసిన వెబ్‌కోడింగ్ శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో మూడ్రోజులపాటు నిర్వహించిన వైబ్‌కోడింగ్ ముగిసింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసర్ డిజిటల్ ఎఐ పరిశోధన, అభివృద్ధి ఇంజినీర్ ఎం.విజయ్‌కుమార్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాలలో ప్రస్తుత, భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించారు. విభాగ శిక్షకులుగా గ్రాడ్ ఎక్స్‌పర్ట్ రమేష్ చోక్కరా, ఆక్సెంచర్ రెడ్డిసురేష్, వి2 మైండ్స్ సాఫ్ట్‌వేర్ సత్యగోపాల్ చిన్నారి విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ కిట్స్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. ఈకళాశాలలు విద్యార్థుల ప్రతిభను, సజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాలను అభివద్ధి చేయడానికి అన్ని అవకాశాలను కల్పిస్తున్నాయని, ఇక్కడ అందించే ఆధునిక సౌకర్యాలు, నిపుణుల మార్గదర్శకత్వం, ప్రాక్టికల్ అనుభవాల ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి సన్నద్ధమవుతు న్నారన్నారు. కళాశాల సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాక, సజనాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను కూడా నేర్పుతున్నామని అన్నారు. కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను పొందుతున్నా రన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు, ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐ అండ్ ఎంఎల్ విభాగం అధిపతి డాక్టర్ జి.మురళి, కన్వీనర్ ఎస్.కె. ఆయేషా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అసోసియేట్ ట్రైనర్లుగా మణిచోక్కరా, జ్యోతి,ప్రియా ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, కోడింగ్ వ్యూహాలు, సాంకేతిక సమస్యల పరిష్కారాలలో విద్యార్థులను గైడ్ చేశారు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్

మాట్లాడుతున్న వేణుగోపాల సోమిరెడ్డి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు కదలాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు, ముఖ్యంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు కదలాలని వైసిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బురముక్కు వేణుగోపాల సోమిరెడ్డి కోరారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని కేఎల్ రావు కాలనీలో చిన్నం అనిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వేణుగోపాల సోమిరెడ్డి మాట్లాడారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు సిహెచ్.శ్రీనివాస మధు, టి.రామిరెడ్డి, జి.సుదర్శన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి : రెక్టార్ శివరాం ప్రసాద్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ సూచించారు. వర్సిటీ ఫుడ్‌సైన్స్ విభాగం, సిఎస్ఆర్ విభాగాలు సంయుక్తంగా పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం పెదకాకానిలోని బాజీ నగర్లో ఉన్న ఎంపిపిఎస్ స్కూల్లో జరిగింది. డాక్టర్ బి. భబిత, ప్రొఫెసర్ కె.వి.శాంతిశ్రీ, డాక్టర్ జలజ, డాక్టర్ మంజుల, డాక్టర్ యం.వి.రమణ, డాక్టర్ డి. కొండలరావు, షేక్ గౌన్య, ఎన్.శివప్రసాద్ పాల్గొన్నారు.

గీతమ్స్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్నటువంటి గీతమ్స్ హైస్కూల్లో దీపావళి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారన్నారు. దీపావళి వేడుకలు ధనత్రయోదశితో ప్రారంభమవుతాయి. ఈ రోజున భక్తులు లక్ష్మీదేవిని, కుబేరుడిని పూజించి సంపద, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు. ముఖ్యంగా, బంగారం, వెండి నాణేలు, ఆభరణాలు లేదా కొత్త గఅహెూపకరణాలను కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ రోజు కొత్త వస్తువులు కొంటే అదఅష్టం కలుగుతుందని నమ్ముతారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కఅతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు ఆలపించిన పాటలు, ప్రదర్శించిన నత్యాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయని బెల్లంకొండ భారతి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బెల్లంకొండ భారతి బహుమతులు ప్రధానం చేసి అభినంది ంచారు.